ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 01, జూన్ 2024 16 పేజీలు

# ఏరువాకకు అంతా సిద్ధం!

## సాగర్ ఆయకట్టు రైతుల్లో సీతారామ ఆశలు

- లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదలకు సన్నాహాలు
- వారం రోజుల్లో తొలకరి పలకరింపు
- ఖాయమంటున్న నిపుణులు
- విత్తనాల కోసం ఆరాటపడుతున్న అన్నదాతలు



మధ్యపేజీలో...

# ఎలక్షన్ కౌంట్‌డౌన్ స్టార్ట్

మధ్య పేజీలో...



# విస్తరణ విఫలయత్నమేనా

- ప్రవేటు కంపెనీలు పామాయిల్ ఫ్యాక్టరీలు పెట్టడంలేదు
- వారి గడువు పూర్తయి నెలలు గడుస్తున్నాయి
- తెలంగాణాలోని 25 జిల్లాల్లో ఇదే పరిస్థితి
- ప్రభుత్వ ఉత్తర్వులకు విలువేది
- ఫెడరేషన్ పెట్టిన రూ.కోట్ల ఖర్చుకి ఫలితమేమి
- ఎండి వ్యాఖ్య తరువాత వెబ్‌సైట్‌లో సమాచారం ఏమైపోయింది
- అశ్వారావుపేట మాదిరి దిగుబడులు అంతటా రావంటున్నారు

2వ పేజీలో...

అశ్వారావుపేట–ప్రభాతవార్త









# విస్తరణ విఫలయత్నమేనా



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లాల్లో పామాయిల్ సాగుని విస్తరించేందుకు గత కెసిఆర్ సర్కార్ చేసిన ప్రయోగం విఫలమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రూ.కోట్ల నిధులు వెచ్చించి ఈ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యానికి తలుపులు తెరిచినా ఆలోచన అక్కరకు రానట్లే కనిపిస్తున్నది. నిజానికి నాటి సర్కార్ సదుద్దేశ్యంతోనే ముందుకు అడుగేసినప్పటికీ., ఆచరణలో అనేక సమస్యలు అతలాకుతలం చేశాయనడంలో అనుమానం అవసరం లేదు. ఈ మహాయజ్ఞం కోసం విదేశాలనుంచి తెచ్చుకున్న రకరకాల సీడ్‌లింగ్స్ విలువే దాదాపు రూ.100 కోట్లని ధృవపడని సమాచారం. ఇందులోనే రూ.కోట్ల నిధులు ని ప్ప్రయోజనమవ్వకపోతే బాగుండుననే అందరూ కోరుకుంటున్నారు. మరయితే జరుగుతున్న దాన్ని బట్టి గమనించినపు అంతపనీ జరుగుతుందేమోనని భయాలూ లేకపోలేదు. తెలంగాణా నూనెగింజల సమాఖ్య కొత్త ఎండి అశోక్‌రెడ్డి తాజాగా ఇచ్చిన ఒక ప్రకటన అందుకు ఊతమిస్తున్నది. "ఏ ప్రైవేటు కంపెనీలైతే ఫ్యాక్టరీ జోన్‌లను పొందారో వారు తమతమ ప్రాంతాల్లో విధిగా ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టితీరాలి" ఇదీ ఎండి పత్రికలకు ఇచ్చిన వాంగ్మూలం. ఇందులోనే సమస్య తీవ్రత నిక్షిప్తమై ఉన్నది. 2020 సంవత్సరంలో విస్తరణ ప్రక్రియ మొదలెడితే., నాలుగేళ్ళు గడుస్తున్నా దాదాపు అన్ని ప్రైవేటు కంపెనీలూ సర్కార్ నిబంధనలకనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టలేదంటే.,ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదనే కదా. ఫ్యాక్టరీజోన్‌ల కేటాయింపులు జరిగి, ఆయా ప్రాంతాలను దక్కించుకున్న ప్రైవేటు కంపెనీల వారు, పామాయిల్ నర్సరీలు పెంచి, హార్టికల్చర్ గుర్తించిన ఫీజిబిలిటీ క్షేత్రాల్లో రైతుల ఇష్టప్రకారం, పామాయిల్ తోటలను విస్తరించాలి. ఇది పూర్తయి రైతులంతా తోటలను శ్రద్ధగా పెంచడం, తద్వారా 36 మాసాలు పూర్తికాగానే ఆ తోటల్లో ఉత్పత్తి ప్రారంభమవడం, ఈ ఉత్పత్తిదారులందరి సౌకర్యంకోసం వారికి అందుబాటులో ఆ కంపెనీలే "ప్రాసెసింగ్" యూనిట్లు విధిగా స్థాపించడం.,నిజానికి ఇదీ ప్రభుత్వ సంకల్పం. కానీ 40 మాసాలు దాటిపోతున్నా ఎక్కడిగొంగళి అక్కడే ఉన్నదనేది సాక్షాత్తూ ఎండి అశోక్‌రెడ్డి ఆవేదనలోనే స్ఫురించడంలేదూ. ఈ ప్రాజెక్ట్ పూర్వాపరాలను విశ్లేషిస్తే మరింత స్పష్టంగా సమస్య అర్ధమవుతుంది.

### ప్రైవేటు కంపెనీలకు 22లక్షల హెక్టార్ల కేటాయింపులు

ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్:60/తేది:16.12.2020 ద్వారా తొలిసారిగా పామాయిల్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు రెడ్‌కార్పెట్ వేసింది. ఇందులో మొత్తం 25 జిల్లాల్లో పామాయిల్ విస్తరణకు ప్రణాళికలు వేశారు. నారాయణ్‌పేట్,జోగులాంబ గద్వాల్, భద్రాద్రికొత్తగూడెం జిల్లాను టిఎస్ ఆయిల్‌ఫెడ్ (5000 హెక్టార్లు), మెహబూబాబాద్ గోద్రేజ్ ఆగ్రోలిమిటెడ్(28124 హెక్టార్లు), సూర్యాపేట, నల్గొండ రుచిసోయా ఇండస్ట్రీస్‌లిమిటెడ్(47202 హెక్టార్లు), కరీంనగర్,జగిత్యాల్ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ (30846హెక్టార్లు), ఆదిలాబాద్,కొమరంభీమ్ ఆసిఫాబాద్ నవభారత్ ప్రైవేట్ లిమిటెడ్(27221 హెక్టార్లు), సిద్దిపేట, జనగాం 3ఎఫ్‌ఆయిల్‌పాం ప్రైవేట్ లిమిటెడ్ (27634 హెక్టార్లు), మంచిర్యాల్ మ్యాట్రిక్స్ సెక్యూరిటీ లిమిటెడ్(12800 హెక్టార్లు), నిర్మల్, మెహబూబ్‌నగర్, రాజన్నసిరిసిల్ల, నాగర్‌కర్నూల్,వనపర్తి,నిజామాబాద్, జిల్లాలు ప్రియూనిక్ ప్రైవేట్ లిమిటెడ్(48920 హెక్టార్లు), పెద్దపల్లి తిరుమల ఆయిల్స్ (18069హెక్టార్లు), వరంగల్ రూరల్ రామచంద్ర ఆయిల్స్(23118 హెక్టార్లు), వరంగల్ అర్బన్ కెఎన్ బయోసైన్సెస్ (5600), ములుగు ఛిద్రూపీసర్వీసెస్ లిమిటెడ్(10000 హెక్టార్లు), కామారెడ్డి విశ్వఆగ్రోటెక్(26337 హెక్టార్లు), భూపాలపల్లి జిఎం రెడ్డికాటన్ ప్రైవేట్‌లిమిటెడ్స్(19900 హెక్టార్లు).,ఇలా మొత్తం 23లక్షల5వేల292 హెక్టార్ల విస్తీర్ణంలో కొత్తగా పామాయిల్‌ని విస్తరించేందుకు ఆయా ప్రాంతాలను ఫ్యాక్టరీజోన్‌లుగా ప్రభుత్వం ఈ ప్రకారం నోటిఫై చేసింది. రూ.కోట్లు ఖర్చుచేసి సీడ్‌లింగ్స్ విదేశాలనుంచి కొనుగోలు చేశారు. ఆరంభశూరత్వమంటారు కదా.,స్టాటింగ్‌లో అబ్బో ఇంకేముంది రాష్ట్రం పామాయిల్‌లో ఈతకొట్టేస్తుందన్నంత బిల్డప్పులిచ్చారు. ఆకాంక్షించడం తప్పుకాదు. కానీ ఆమేరకు ఆచరణ సాధ్యం ఎంతమేరకు అనేది కూడా చూడాలి కదా. ఆ ముందు చూపు లేనందున ఈరోజు లక్ష్యం నీరుగారుతున్నదనే విమర్శలకు దారితీసింది.

### ఎదురవుతున్న ఆటంకాలేమిటి

ఫ్యాక్టరీ జోన్‌ల కేటాయింపులు జరిపేసి ప్రైవేట్‌కంపెనీలకు ఏరియాలను ఎలాట్ చేసేసినంత మాత్రాన, ఇన్ని లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పామాయిల్ తోటలు కళకళలాడిపోవాలి కదా. కానీ ఆ స్థాయిలో ప్రగతి లేదని తెలుస్తున్నది. ఇందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. అశ్వారావుపేట- దమ్మపేట మండలాల్లో ఈ పంట విజయవంతమైనంతగా, రాష్ట్రంలోని తత్తిమా ప్రాంతాల్లో అంత ఫలితాలనివ్వడంలేదని, ఈరంగంలోని అనేకమంది నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా ఈ రెండు మండలాల్లోని సమశీతోష్ణవాతావరణ స్థితులు, పుష్కలమైన భూగర్భజలాలు, ఆ జలాలు కూడా మంచి రుచిని కలిగి ఉండటం, అన్నింటికీ మించి సారవంతమైన ఎర్రచెక్కు నేలలు, ఇలాంటి సానుకూలతల మూలంగా ఎకరాకు సాలీనా గరిష్టంగా14టన్నుల దిగుబడులు సయితం అవలీలగా వస్తున్నాయి. అంత దాకా ఎందుకు పక్కనున్న సత్తుపల్లికి వెళితేనే దిగుబడుల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయంటున్నారు. అందువల్ల హార్టికల్చర్-టిఎస్ ఆయిల్‌ఫెడ్ విభాగాలు ఎంత చిత్తశుద్ధితో కృషి చేసినా, రైతుకు తృప్తి లేనప్పుడు విస్తరణ సాధ్యంకాదనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ప్రధాన కారణాల మూలంగానే రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతులు పామాయిల్‌ని ఆదరించేందుకు సుముఖత చూపడంలేదనే వార్తలు మెండుగా వినిపిస్తున్నాయి. దాంతో ఆయా ప్రైవేటు కంపెనీలు ఎంత తాపత్రయ పడితే మాత్రం ప్రయోజనం ఏముంటుంది. డబ్బు ఖర్చు తప్ప. అనుకున్నది అనుకున్నట్లు విస్తరించి, ముడి పామాయిల్ దిగుబడులు వస్తేనే కదా, ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టేది. "ఆయనే లేనప్పుడు తెల్లవస్త్రాలెందుకు" అనే సామెత ఉండనే ఉందిగా.

### వెబ్‌సైట్‌లో సమాచారం ఏమైంది

టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఎండి అశోక్‌రెడ్డి ప్రకటన నేపధ్యంలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీ జోన్లు తీసుకున్న వారంతా విధిగా ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలని ఆయన సూచించన తరువాత.,ఈజీఓ కి సంబంధించిన సమాచారం గూగుల్ లో కనిపించడంలేదు. ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్:60 వివరాలన్నీ నిన్నటిదాకా భద్రంగా ఉన్నాయి. తీరా శుక్రవారం రోజున అది ఓపెన్ చేస్తే "దీన్ని తేసేసయినా ఉండాలి..పేరయినా మార్చి ఉండాలి..ఫైల్ తాత్కాలికంగా అందుబాటులో లేకుండానయినా ఉండాలి" అనే కాషన్ ప్రత్యక్షమైంది. మరి ఇది కావాలని చేశారా యాధృచ్ఛికమా అనేది తెలియాల్సి ఉన్నది.

# మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే సహించం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించినా, మీడియా విలువను దిగజార్చినా సహించేది లేదని ప్రెస్‌క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం పత్రికలు విడుదల చేసిన లేఖలో పేర్కొంది. గత కొంత కాలంగా భద్రాచలంలోని పలు సోషల్ మీడియాలో ప్రధానంగా వాట్సాప్ గ్రూపుల్లో మీడియాను లక్ష్యంగా చేసుకుని కొందరు చేస్తున్న ప్రకటనలు, పెడుతున్న పోస్టింగ్స్ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని, ప్రెస్ క్లబ్‌లను, అందులోని సభ్యులే టార్గెట్‌గా కొందరు స్వార్ధపరులు రాస్తున్న రాతలు రోత పుట్టిస్తున్నాయని శనివారం ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాచలం ఆధ్వర్యంలో జర్నలిస్టులు భద్రాచలం ఏఎస్పి, సీఐలను కలిసి ఫిర్యాదు చేశారు.

ఇకపై ఎవరైనా మీడియాను ఉద్దేశించి అసభ్యకరంగా ప్రకటనలు చేసినా, జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు, బ్లాక్మెయిల్ చేస్తూ పోస్టింగ్‌లు పెట్టినా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లను కూడా బాధ్యులను చేస్తూ సదరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, లీగల్‌గా వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ముత్తయ్య సేవలు మరువలేనివి

### -పీఏసీఎస్ సీఈవోను సన్మానించిన సంఘ చైర్మన్ సభ్యులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం పీఏసీఎస్ సీఈవో యూ.ముత్తయ్య సేవలు మరువలేనివని దుమ్ముగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి ఎక్స్ డీసీసీబీ చైర్మన్ వై.రవికుమార్‌లు అన్నారు. దుమ్ముగూడెం పీఏసీఎస్ ముత్తయ్య పదవి విరమణ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సీఈవో ముత్తయ్యను సంఘ చైర్మన్, డీసీసీబీ మాజీ చైర్మన్ పలువురు సంఘసభ్యులు, రైతులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో రైతాంగానికి పీఏసీఎస్ ద్వారా ముత్తయ్య అనేక సేవలు చేశారని ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉండి ప్రభుత్వం రైతులకు కల్పించిన అనేక పథకాలను రైతులకు చేరవేయడంలో ఆయన కృషి మరువలేనిదని వారు అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఉద్యోగుల సంఘ సలహాదారు ఎస్కె జిలానీ, దుమ్ముగూడెం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, పలువురు సంఘ డైరెక్టర్‌లు, సభ్యులు, రైతులు, గ్రామస్తులు, తోటి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# గువ్వలగూడెం వద్ద డిసిఎం వ్యాన్ ఫల్టీ

## -ఒకరు మృతి, మరొకరికి గాయాలు

*నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం గ్రామం వద్ద శుక్రవారం ప్రమాదవశాత్తు టాటా డిసిఎం వ్యాన్ రోడ్డు పై నుంచి పల్టీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయాలైనాయి. రాజమండ్రి నుంచి మిర్యాలగూడెంకు పనసకాయల లోడుతో వెళ్తున్న టాటా డిసిఎం వ్యాన్ గువ్వలగూడెం వద్దకు రాగానే హటాత్తుగా అదుపు తప్పి ఈ ప్రమాదంకు గురైంది. డిసిఎం వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మిర్యాలగూడెంకు చెందిన దొండ నాగరాజు, ప్రభాకర్‌లకు తీవ్రంగా





గాయాలైనాయి. గాయపడిన వారు ఇరువురిని స్దానికులు 108 అంబులెన్స్ వాహనంలో వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. దొండ నాగరాజు పరిస్దితి బాగా విషమించడంతో వెంటనే ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు అంబులెన్స్ వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్య సిబ్బంది చెప్పారు. మృతుడు దొండ నాగరాజు మతృదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# చావే శరణ్యం

## ..- వ్యవసాయ భూములు లాక్కుంటే బతికేదెలాగా..

## సీఆర్‌పీఎఫ్‌కు మరోచోట భూములు ఇవ్వండి

### - బోర్డు పెట్టేందుకు వచ్చిన సీఆర్‌పీఎఫ్- ఆందోళనకు దిగిన రైతులు, ప్రజలు

-

*చుంచుపల్లి/రుద్రంపూర్, - ప్రభాతవార్త:*

వందల సంవత్సరాల క్రితం మా తాతలు, తండ్రులు, తాము, తమ పిల్లలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటే తాము బతికేదేట్లాగా అని ఈ భూములను కోల్పోతే జీవనాధారం ఉండదని తమకు చావే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని చుంచుపల్లి మండలం రుద్రంపూర్, లక్ష్మీపురం తండా, త్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్ వెనుక ప్రాంతాలను ఆనుకొని సుమారు 70 ఎకరాలలో





రైతులు గత అనేక సంవత్సరాలుగా వ్యవసాయాన్ని చేసుకుంటూ సాగిస్తున్నారు. అయితే ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే గతంలో ఈ 70 ఎకరాలను సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు అప్పగించారు. అయితే కొన్ని సంవత్సరాలుగా రైతులకు బెటాలియన్ సిబ్బందికి మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు నిలువరించడం బెటాలియన్ సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోవడం లాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. రెవెన్యూ, పోలీస్ అధికారులు సైతం సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు మొగ్గు చూపుతుండటంతో మరింత జటిలమవుతుంది. శుక్రవారం సైతం రుద్రంపూర్ తండా సమీపంలో బెటాలియన్ సిబ్బంది బోర్డులు పాతేందుకు వచ్చారు. అంటేకాకుండా తండాలోనివాసం ఉంటున్న ప్రజల ఇండ్లను ఆనుకొని హద్దులు సైతం నిర్ధారించడంతో రైతులు, ప్రజలు ఆందోళనకు దిగారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో రైతులు ప్రజల వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తంగా మారింది. మా జీవనాధారం ఈ వ్యవసాయ భూమిలేనని, ఆ భూములను కూడా ఎలా లాక్కుంటారని ప్రశ్నించారు. గత అనేక సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూములను లాక్కొని మా పొట్టకొడతారా అని ప్రశ్నించారు. అధికారులను, రాజకీయ పార్టీల నాయకులు ఒక్కటై ఆగం చేస్తున్నారని రోధిస్తూ గోడును వెల్లబుచ్చుకున్నప్పటికీ బెటాలియన్ సిబ్బంది వారు వచ్చిన పనిని చేసుకొని వెళ్లారు. బోర్డులను పాతడంతో తమకు దిక్కెవరిని విలపించారు రైతులు. నియోజకవర్గ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ భూములు ఉన్నాయని ప్రభుత్వ భూములోలన బెటాలియన్ కానయంపు పెట్టుకోవచ్చు కదా రైతుల భూములను లాక్కొని వాళ్ల పొట్ట మీద ఎందుకు కొడతారని ఇది చూసినా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మరోచోట సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు భూములు అప్పగించి ఈ రైతుల భూములను రైతులకే ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

*ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:*

ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ పెండింగ్‌పై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. తహశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్‌కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్‌కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. జూన్ 7న జిల్లా కలెక్టర్, దరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్‌లైన్, పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్లపై సమీక్ష నిర్వహించనున్నారని ఆలోగా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

*నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:*

రామచంద్రాపురం గ్రామంకు చెందిన జడ గోపి (23) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్తులు చెప్పారు. మృతుడు గోపికి ఇటీవల వివాహం నిశ్చితార్దమైనట్లు తెల్సింది. కుటుంబ పరిస్దితుల కారణంగానే సదరు యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని వారు చెప్పారు. ఆత్మహత్యకు పాల్పడిన జడ గోపి మృతదేహంకు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ నందు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసారు.

## అనారోగ్యంతో నీరుకొండ వరప్రసాద్ మృతి

*మధిరరూరల్, మే 31, ప్రభాతవార్త:*



మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత నీరుకొండ వరప్రసాద్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. వరప్రసాద్ మధిర మాజీ ఎమ్మెల్యే, దివంగత కట్టా వెంకటనర్సయ్యకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాల్లో వరప్రసాద్ చురుగ్గా పాల్గొన్నారు. ఆయన మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు.

## నా తండ్రిది హత్యే

*ఎర్రుపాలెం, మే 31, ప్రభాతవార్త:*



ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల వైన్‌షాపు సమీపంలో తన తండ్రి పరిగెల శ్రీనివాసరావు(50)ను ఇరువురు వ్యక్తులు కలిసి హత్య చేసినట్లు పరిగెల ఆంజనేయులు ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన తన తండ్రి శ్రీనివాసరావు ఇంటివద్ద నుంచి బజారుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన భీమిరెడ్డి నరేందర్‌రెడ్డి, జి.వెంకటరెడ్డితో కలిసి రేమిడిచర్ల వెళ్లి వైన్‌షాపులో మందు తెచ్చుకొని సమీపంలోని వేపచెట్టు కింద గొడవపడ్డారు. ఈ ఘర్షణలో తన తండ్రి శ్రీనివాసరావు కంటి దగ్గర గాయమై మృతిచెందాడు. ఈ విషయం తనకు నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి మీనాన్న చనిపోయాడని చెప్పాడు. నేను, గ్రామపెద్దలకు, బంధువులకు విషయం తెలియజేశాను. తన తండ్రిని భీమిరెడ్డి నరేందర్‌రెడ్డి, జి.వెంకటరెడ్డిలు చంపి ఉంటారని అనుమానం ఉందని, తన తండ్రి మృతికి కారణమైన ఇరువురిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పేకాట స్ధావరంపై దాడి

*పాల్వంచ క్రైం, మే 31 - ప్రభాతవార్త:*

మండలంలోని జగన్నాథపురం పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. రూ.3400 నగదుతో పాటు గుగులోత్ చందులాల్, మాలోత్ బాబురావులను అదపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న వారు ధర్మసోతు శ్రీరాం, శివకుమార్, గుగులోత్ కార్తీక్, సతీష్, రఘువర్ధన్‌లు పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## హనుమాన్ జయంతి ఆహ్వానం

*కార్పొరేషన్, మే 31, ప్రభాతవార్త:*

నగర పాలక సంస్థ పరిధిలోని బోనకల్ రోడ్ శ్రీరాంనగర్ రోడ్‌నెం9లో గల శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ శనివారం వైశాఖ బహుళ దశమి పురస్కరించుకొని పురాబాద్రా నక్షత్ర హోమం, సుదర్శనహోమం నిర్వహించబడునని వారు తెలిపారు. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. అలాగే ఉదయం 6గంటలకు స్వామివారి పంచామృతాభిషేకములు నిర్వహించబడునని ఆలయ కమిటి తెలిపింది.




## శ్రీసాయిమందిరానికి రూ.2లక్షల విరాళం

భద్రాచలంఅంకల్చురల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో గల శ్రీసాయిబాబా వారి మందిరానికి రూ.2లక్షల విరాళం సమకూరింది. పట్టణానికి చెందిన పద్మక్లాత్ స్టోర్స్ యజమాని గొండెల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు గొండెల రత్నకుమారి చేతులమీదుగా శ్రీసాయిబాబా వారికి చేయించనున్న (బంగారు పూతతో చేసే) స్వర్ణ సింహాసనం నిమిత్తం విరాళాన్ని ఆలయ అధ్యక్షుడు, కోశాధికారి తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కుంచాల రమేష్‌లకు అందజేశారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు మందరపు నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన యువత నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవెలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ హైద్రాబాద్ వారి చేత దూర విద్యావిధానం ద్వారా పీజీ డిప్లమా ఇన్ రూరల్ డెవెలప్‌మెంట్, పీజీ డిప్లమా ఇన్ ట్రైబల్ డెవెలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ పీజీ డిప్లమా ఇన్ జియో స్పెషల్‌టెక్నాలజీ అప్లికేషన్ ఇన్ రూరల్ డెవెలప్‌మెంట్, డిప్లమా ఇన్ పంచాయతీ గవర్నర్స్, రూరల్ డెవెలప్‌మెంట్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయినందున, అర్హులు, ఆసక్తి గల గిరిజన యువత ధరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు డిగ్రీ చదువుకున్న వారు జూన్ 15వ తేదీ లోగా ఎన్ఐఆర్‌డీ వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, కోర్సు కాల వ్యవధి 18 నెలలు ఉండగా గిరిజన అభ్యర్థులు ధరఖాస్తు ఫీజు రూ.300లు చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మిగతా వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐఆర్‌డీపీఆర్.ఓఆర్‌జీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన కోరారు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ విత్తనాల దుకాణాలను శుక్రవారం ఏ.డీ.ఏ సుధాకర్‌రావు, పట్టణ సీఐ వై.సంజీవరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు ఇన్వాయిస్ స్టాక్స్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా మిర్చి, పత్తి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని, వారికి విధిగా బిల్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆమోదిత లైసెన్స్ డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసి ఉక్కుపాదంతో అణచి వేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, ఇందులో భాగంగానే విత్తన షాపులను, గోడౌన్‌లను తనిఖీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం సీజన్ ముగిసేంత వరకు విత్తన దుకాణాలపై తనిఖీలు యద్దేశ్చగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినా, గుడ్డ సంచులలో అమ్మినా, బీల్ లేకుండా అమ్మినా వారిపై విత్తనచట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సింగరేణిలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**జీఎం బీఆర్.దీక్షితులు**

కొత్తగూడెం కలెక్టరేట్, మే31 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జీఎం (సెక్యూరిటీ, పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్.దీక్షితులు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో హెచ్‌ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సమావేశంలో జీఎం మాట్లాడుతు జూన్ 2న రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోల్‌బెల్ట్‌లోని అన్ని ఏరియాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న వేడుకలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉదయం 8గంటలకు జాతీయజండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండను వేస్తారన్నారు. అనంతరం ప్రకాశం మైదానం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు తెలంగాణ రన్ నిర్వహించి అమరవీరుల స్తూపానికి నివాళ్లు అర్పిస్తారన్నారు. సాయంత్రం 6గంటలకు నుంచి ప్రకాశం మైదానం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి తెలంగాణ అమరులకు నివాళ్లు అర్పిస్తారని, సాయంత్రం 7గంటల నుంచి ప్రకాశం మైదానంలో సాంస్కృతిక వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ సినీ గాయకులు మాళవిక, పవన్‌కల్యాణ్ బృందం ఆధ్వర్యంలో సినీ మ్యూజికల్ నైట్, జబర్దస్త్ ఫేమ్ రామ్‌ప్రసాద్, శాంతిస్వరూప్ బృందం హాస్యవల్లరి, మిమిక్రి కళాకారుడు రవి ప్రదర్శన, ఢీ డ్యాన్స్‌ప్రోగ్రాం ఫేమ్ రాజు బృందం నృత్యప్రదర్శనలు, రామ్ ఆఖిల్ ఇంద్రజాల ప్రదర్శనలు, శాస్త్రీయ నృత్య కళాకారిణి సీతాప్రసాద్ బృందం నృత్య ప్రదర్శన, యాంకర్ దీప్తి పాల్గొంటున్నట్లు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కార్యక్రమాలను వీక్షించి విజయవంతం చేయాలని కొరారు. కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం సుశీల్, సీనియర్ పీవో టి.శ్రీనివాసరావు, జీకే కిరణ్‌కుమార్, వెల్ఫేర్ పీఏ కె.వరప్రసాద్‌రావు, పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

రహదారి సౌకర్యం లేని అటవీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజన కుటుంబాలలో చీకటిని పారదోలి వెలుగును ప్రసాదించడానికి ఆ గ్రామంలోని కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో అశ్వారావుపేట మండలంలోని వాగోడ్డుగూడెం, నారాయణపురం గ్రామాలలోని గిరిజనులు వారి కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు పీవో కృతజ్ఞత తెలియజేయడానికి వచ్చి వారి మనస్సులోని ఆనందాన్ని తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎన్నో ఏళ్ళుగా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక గిరిజన రైతులు, గిరిజన కుటుంబాలు అవస్థలు పడుతుండేవారని, వారి గ్రామాల యొక్క సమస్య నా దృష్టికి రాగానే విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సమస్య దేని వలన వస్తుందో తెలుసుకుని ముఖ్యంగా ఫారెస్టు అధికారుల వలన ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇవ్వడం లేదని తెలిసి, ఫారెస్టు వారికి ఇబ్బందులు లేకుండా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కొరకు గిరిజనులు కొంత డబ్బు చెల్లించిన ఫారెస్టు అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో విద్యుత్ సౌకర్యం కల్పించలేదని ఆయన అన్నారు. వాగోడ్డుగూడెం గ్రామంలో 50 ఆదివాసీ కుటుంబాలు, నారాయణపురం గ్రామంలో 25 ఆదివాసీ కుటుంబాలు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారని, వారి గ్రామాలకు కరెంటు పోల్, ప్రతి ఇంటికి కరెంటు మీటర్‌తో సహా వారికి నయా పైసా ఖర్చు లేకుండా ప్రతి కుటుంబానికి విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పవన్ మునీర్‌పాషా, గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.



## వలస గొత్తికోయ గ్రామ ప్రజలకు మేకలు పంపిణీ

**-పంపిణీ చేసిన మేకలను సద్వినియోగం చేసుకోండి**

**-లివింగ్ సాక్రిఫీస్ మినిస్ట్రిస్ డైరెక్టర్ దేవసహాయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు వలస గొత్తికోయ గ్రామమైన మానుగట్ట గ్రామంలో ఉన్న కుటుంబాలకు లివింగ్ సాక్రిఫీస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ దేవసహాయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మేకలను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా కొయ్యలూగూడెంకు చెందిన ఆ సంస్థ డైరెక్టర్ దేవసహాయం చేతులమీదుగా 50 కుటుంబాలకు సుమారు రూ.4లక్షలు విలువ చేసే మేకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఒక్కొక్క కుటుంబానికి రెండు మేకలను పంపిణీ చేయడం జరిగిందని, ఆదివాసీలు ఆర్థికంగా ఎదుగుదల కోసం మేకల పంపిణీ చేశామని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యోహాన్, ఎల్.ఎస్.ఎం సంఘ సభ్యుడు కోడె సోమ్యూల్, యాకూబ్, రాజేష్, ప్రవీణ్, ప్రసాద్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**-తహసిల్దార్ ముజాహీద్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండలంలోని ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ముజాహీద్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని సారపాక బ్రిడ్జీ సమీపంలోని, గొమ్మూరు ఇసుక రవాణా రహదారులకు జేసీబీ సహాయాంతో కందకాలను ఆయన దగ్గర ఉంచి తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండలంలోని ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఇదే రీతిలో మండలంలోని ఇసుక అక్రమ రవాణా దారులకు కందకాలను తీపిస్తామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి విత్తనాలు సరిపడా అందుబాటులో ఉన్నాయి

## - రైతులు ఆందోళన అవసరం లేదు - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

పాల్వంచ రూరల్, మే 31 - (ప్రభాతవార్త): పత్తి విత్తనాలు సరిపడా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. జిల్లాలో పత్తి విత్తనాల లభ్యత ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్వంచలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో విత్తనాలు ఉన్నాయి, ఎన్ని రైతులు కొనుగోలు చేశారు, రైతులు ఏ విధంగా స్పందిస్తున్నారో అనే విషయాలు పరిశీలించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 2,16,625 ఎకరాలలో సాగు అవుతుందని, అంచనా వేయగా ఇప్పటి వరకు 2,38,004 పత్తి విత్తన ప్యాకెట్లు



వచ్చాయని, పత్తి సాగుకు అవసరమైన 5,41,560 ప్యాకెట్లు మరో వారం రోజుల్లో వస్తాయని రైతులు ఇది గమనించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ... వర్షపాతం కనీసం 50-60 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిన తర్వాతే పత్తి విత్తనాలు విత్తుకోవాలని రైతులను కోరారు. అదే విధంగా బీటీ 2 పత్తి విత్తనాలు రకాలు చాలా వరకు ఉన్నాయని, గత సీజన్లో ఏది మంచి దిగుబడి వచినచందో గమనించి తదనుగుణంగా విత్తన రకాల ఎంపిక చేసుకోవాలని రైతులను కోరారు. పాల్వంచలోని రాంసాయి ఆగ్రోస్, బాలాజీ ట్రేడర్స్ విత్తన దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించారు. అదనపు కలెక్టర్తో పాటు డీఏవో, ఏడీఏ టెక్నికల్ రవికుమార్, ఏవో శంభోశంకర్లు ఉన్నారు. జిల్లాకు 3900 క్వింటాళ్ల జీలుగు, 422 క్వింటాళ్ల జనుము విత్తనాలు కేటాయించడం జరిగిందని, ఇప్పటి వరకు 1733 క్వింటాళ్ల జీలుగు, 155 క్వింటాళ్ల జనుము విత్తనాలను 60 శాతం రాయితీపై రైతులు కొనుగోలు చేశారని జిల్లావ్యవసాయ అధికారి బాబురావు తెలిపారు.

# నీటి నిల్వలు కాపాడుటకు...భూసారం పెంపునకు దోహదం

### వువ్వెత్తున లేచిన ఉపాధి హామీ...

కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అత్యధిక మంది కూలీలకు చేతి నిండా వేసవిలో పని కల్పించడం జరిగింది. ఈ పంచాయితీ కామేపల్లి మండలంతో పాటు జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. నిరుపేదలకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు సైతం పని కల్పించడంలో ముందంజలో ఉంది. తద్వారా వలసలు నివారణలో, నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించడంలో సగటు వేతనం అధికంగా తీసుకోవడంలో గ్రామం ప్రథమ స్థానంలో ఉంది. ఉపాధి హామీ పథకం అమలులో 2006 నుంచి అగ్రస్థానంలో ఉంది. ఈ సంవత్సరంలో కూడా ఉపాధి





కల్పనలో 100రోజుల దగ్గరలో 80శాతం జాబ్ కార్డులు ఉన్నాయి. ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏపిడి వెంకటపతిరాజు, ఈసీ దామల్ల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు దేవిడ్ రాజు, భాస్కర్, బావుసింగ్ ప్రోత్సాహంతో అధిక శాతం మంది కూలీలు ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో 100రోజులు పనులు చేసే విధంగా గ్రామీణఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ప్రధానంగా పూడికతీత, భూమి అభివృద్ధి. భూగర్భ జలాల అభివృద్ధి, పొలాలకు కాలువల



ఏర్పాటు, చెరువు లో ఒండ్రు మట్టిని తొలగించి రైతులకు భూసారం పెంపొందించడం, నీటి నిల్వను కాపాడటం, నీటి పారుదల,మొక్కలు నాటడం,సంరక్షణ, కందకాలు తీయడం తదితర పనులను చేపట్టడం వలన గ్రామీణ ప్రజలకు వారానికి 1500పైగా వేతనం ఉపాధి దొరుకుతుంది.దాని వల్ల ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోతున్నాయి.100రోజులు పని కల్పించడంతో మరో ఇతర పనులకు వెళ్ళడం లేదు.మండల అధికారులు అవగాహన సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తూ రోజు పని చేసుకునే విధంగా అధికారులు సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామల్ల వెంకటేశ్వర్లు, సీవో శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి టీ.రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, సీనియర్ మేట్ రాయల వీరన్న, టీఏలు దేవిడ్రాజ్, భాస్కర్ పాల్గొన్నారు.కాగా జన జాతరల జాస్తిపల్లి..... వువ్వెత్తున లేచిన ఉపాధి హామీ.. మండల అధికార యంత్రాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికేట్ జారిచేయవద్దు

కార్పొరేషన్, మే 31, (ప్రభాతవార్త): ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికేట్ జారిచేయవద్దని పిడిఎస్యు కమిటి ఆధ్వర్యంలో డిటిఓ ఆఫీస్ సిద్దిక్కు శుక్రవారం వినతి పత్రం అందించారు. ప్రతి ఏటా మే 15లోగా స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించాల్సిన స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 648 స్కూల్ బస్సులు ఉంటే దాంట్లో ఫిట్నెస్ ఉన్నవి 121 అయితే ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందిన బస్సులు కేవలం 15 మాత్రమే ఉన్నాయని కావున ఫిట్నెస్ లేని బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికేట్ జారిచేయవద్దని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా ట్రాన్స్ఫోర్ట్ అధికారి అఫ్రీన్ సిద్దిక్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్లు పాల్గొని మాట్లాడుతూ స్కూల్బస్లలో ఫైర్ సెఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్రాడ్స్ లేకుండానే పాత బస్లకు కొత్తరంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులను అధికారులను మభ్యపెడుతు న్నారని తక్షణమే అధికారులు స్పందించి పిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలన్నారు. నగరంలో రోజు వందల మంది బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని మొన్న కాకతీయ బస్సు రఘునాధపాలెం మండలంలో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సులు యాక్సిడెంట్ కావడమే అని ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యంపై వారు



మండిపడ్డారు. అనంతరం వినతిపత్రానికి స్పందించినా జిల్లా రవాణాశాఖ అధికారి అఫ్రీన్ సిద్దిక్ అధికారి ఆర్టీఓ రూల్స్ కి విరుద్దంగా కాని ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని స్కూల్ బస్సులు రోడ్లపై నడుపుతున్నప్పుడు పిడిఎస్యు బృందం స్పందించి వెంటనే ఆ బస్సుల యొక్క నెంబర్ స్కూల్ బస్సులు నెమ్బ్ మాకు తెలియజేస్తే వెంటనే ఆ స్కూల్ బస్సులను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జ జిల్లా అధ్యక్షులు తిప్పరపు లక్ష్మణ్, నాయకులు కరుణ్, స్టాలిన్, వినయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సైన్స్ సెక్షన్లను సద్వినియోగం చేసుకోండి

మధిరరూరల్, మే 31, (ప్రభాతవార్త): మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల పరిసర ప్రాంత విద్యార్థులు సైన్స్ సెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏఎన్ఎల్.శాస్త్రీ సూచించారు. అనేక సంవత్సరాలుగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ సెక్షన్లు లేకపోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి సైన్స్ విద్యనభ్యసించాల్సి వచ్చిందని తెలిపారు. 2024-2025 విద్యాసంవత్సరానికి సంబంధించి మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ అనే రెండు కొత్త కోర్సులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు బీఏ, బీకాం, బీఎస్సీ కంప్యూటర్ కోర్సులు, జనరల్ కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ ప్రాంత విద్యార్థులు దోస్త్ అడ్మిషన్లు తీసుకొని మధిర డిగ్రీ కళాశాలకు తొలి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. అడ్మిషన్ల సమాచారం కోసం దోస్త్ కోఆర్డినేటర్ జి.అరుణ 9441786508లో సంప్రదించాలని సూచించారు.

## పారిశుధ్య నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్



మధిరరూరల్, మే 31, (ప్రభాతవార్త): మధిర మునిసిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవార్డులో గత నాలుగు సంవత్సరాలుగా పారిశుధ్యం లోపించడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు చర్యలు చేపట్టారు. ఈ పనులను కౌన్సిలర్లు మొండితోక నాగరాణి, కోనా ధనికుమార్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, గద్దల విజయ్, అనిల్, తన్నీరు రామకృష్ణ, యర్రగుంట రమేష్, సందీప్, పుల్లారు బాబు, మోదుగు బాబు, గద్దల నాగరాజు, గద్దల రూతమ్మ, మేదర యశోద, గట్టిగుండె క్రాంతి, నందిపాటి చిన్నబాబు, రాకేష్, వెంకట్, పవన్ పాల్గొన్నారు.

## రోహిణికార్తె ప్రభావంతో ఒక్కసారిగా పెరిగిన భానుడి ప్రతాపం

### మండే ఎండలతో..ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి



కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త): కొద్ది రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి.శుక్రవారం భానుడి ప్రతాపంతో కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎండ తీవ్రత 40 నుండి 44.3డిగ్రీల మధ్య నమోదైంది.ఈ ఏడాది మే ఆరంభానికి ముందే ఎండ తీవ్రత గరిష్ట స్థాయికి చేరింది.మే మొదటి వారం నుంచి వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాలు ఆరెంజ్ అలెర్ట్లోకి చేరాయి.రోహిణికార్తె తన ప్రభావం చూపిస్తోంది.జూన్ 7వరకు ఈ కార్తె కొనసాగనుంది.మండే ఎండలతో..ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు.చిన్న పిల్లలు,గర్భిణీలు, వృద్ధులు విలవిలలాడిపోయారు.

# సంస్థకు అమూల్యమైన సేవలను అందించారు: జీఎం దీక్షితులు



కొత్తగూడెం సింగరేణి, (ప్రభాతవార్త): సంస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణ, అంకితభావంతో కూడిన సేవలను అందించారని వక్తలు అభినందించారు. శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీఎం పర్సనల్ ఐఆర్ అండ్ పీఎం బి.హనుమంతరావు, జీఎం (ఈఅండ్ఎం) స్టోర్స్ బల్లా జీఎస్ఎస్ఎన్ మాచరయ్య, పర్సనల్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్ అండర్ ఆర్సీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పి.ప్రభాకర్‌ల ఉద్యోగ విరమణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల జీఎంలు మాట్లాడుతు జీఎం హనుమంతరావు సీఎంపీఎఫ్ పోర్టల్ రూపకల్పన, పారిశ్రామిక సంబంధల నిర్వహణలో కృషి చేశారన్నారు. జీఎం మాచరయ్య సంస్థకు అమూల్యమైన సేవలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్లు(జీఎం) (సెక్యూరిటీ, వెల్ఫేర్) బీఆర్.దీక్షితులు, కవితానాయుడు జీఎం (ఆర్అండ్డీ)ఎస్డీ సుభాని, ఐఅండ్‌పీఎం రవికుమార్, ఎడ్యుకేషన్ ఎన్.వెంకటేశ్వరరావు, ట్రాన్స్‌పోర్టు జగన్మోహన్‌రావు, వర్క్‌షాప్ అండ్ ఎనర్జీ జేసురత్నం, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. అన్నారు సంస్థ జీఎం బిఆర్.దీక్షితులు, జీఎం కవితా నాయుడు మాట్లాడుతు ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసరావు, డీజీఎంలు అజయ్‌కుమార్, వేణుగోపాలరావు, వైపీఎల్.వరప్రసాద్, ఎస్. వెంకటేశ్వరరావు, పర్సనల్ మేనేజర్లు ముకుంద సత్యనారాయణ, బి.రాజగోపాల్, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, అనిల్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## విద్యానగర్‌కాలనీ ఎస్‌బీఐ మేనేజర్ జగన్‌కు పదోన్నతి



చుంచుపల్లి, మే 31 - (ప్రభాతవార్త): మండలంలోని విద్యానగర్ కాలనీ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ బదావత్ జగన్ పదోన్నతి పొందారు. ఈ విషయం తెలుసుకున్న ఏటూరి రాజేష్‌కుమార్, కూనుమంచి రాజేష్‌లు జగన్‌ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజేష్ మాట్లాడు తూ... నీతి నిజాయితీలకు నిలువెత్తు రూపం, స్నేహశీలి, సేవాతత్వ రుపుడు, మృదు స్వభావి, అనుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. పట్టుదలతో ముందుకు వెళ్లే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి జగన్ కష్టమర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మృదువైన శైలితో వారి సమస్యలు పరిష్కరించి పలువురితో శభాష్ అనిపించుకున్న వ్యక్తి జగన్ అన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో కౌంటర్ సేల్స్‌పై చర్యలు తీసుకోవాలి: కామేష్



కొత్తగూడెం, మే 31 - (ప్రభాతవార్త): ప్రైవేట్ కాలేజీలు, స్కూళ్లలో నిబంధనలకు విరుద్దంగా కౌంటర్లు ఏర్పాటు చేసి బుక్స్, యూనిఫాం, షూస్‌లు అమ్ముతునన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికారుల అండదండలతో ప్రైవేట్ పాఠశాలల జూనియర్ కాలేజీల వారు విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్దంగా స్టేషనరీ వస్తువులను అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, సెలవు దినాల్లో క్లాస్‌లను నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల వారు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బయట రూ.వెయ్యి రూపాయలు ఉంటే యూనిఫాంకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారని, షూస్ రూ.2 వేలు వరకు వసూలు చేస్తున్నారని, బుక్స్ అయితే ఇష్టం వచ్చినంత వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి: కంచర్ల



కొత్తగూడెం, మే 31 - (ప్రభాతవార్త): దశాబ్దాల పోరాటాలతో ఎంతోమంది తెలంగాణ బిడ్డల ప్రాణత్యాగాలతో 2014 జూన్ 2వ తేదీన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రేపటికి పదేళ్ళ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగానిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర సాధన కల సాకారం కోసం ఎంతో మంది తెలంగాణ రాష్ట్ర ప్రజలు నాయకులు, ఉద్యోగులు సమైక్య పోరాటంతో ప్రాణాలను సైతం పణంగా పెట్టి అంచెలంచెల ఉద్యమ పోరాటాలు చేసి ఎంతో మంది అమరవీరుల ప్రాణ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను ప్రజలందరి కోర్కెల మేరకు ఉన్నతంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన తెలంగాణ అమరవీరులను పేరు పేరునా స్మరించుకొని ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు.

## దుర్గారాశి వెంకన్న ఆధ్వర్యంలో సీపీఐలో చేరికలు



చుంచుపల్లి, మే 31 - (ప్రభాతవార్త): మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ రజబలి కాలనీకి చెందిన సుమారు 50 కుటుంబాల వారు సీపీఐ పార్టీలో చేరారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గారాశి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం రాత్రి చేరికలు జరిగాయి. వివిధ పార్టీలకు చెందిన వీరిని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సీపీఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండదండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, చుంచుపల్లి మండల జాయింట్ సెక్రటరీ పోలమూరి శ్రీనివాస్, జోగా అమ్ములు, ఆలీ, డింపు, దీపు, వీరప్పన్, సీనియర్ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

## యాక్టింగ్ పీఏ సాల్మన్‌కు పదవీ విరమణ సన్మానం



రుద్రంపూర్, మే 31 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఏజెంట్ ఆఫీస్‌లో యాక్టింగ్ పీఏ పనిచేసి పదవీ విరమణ అవుతున్నసాల్మన్ రాజును ఏజెంట్ రవీందర్, పీవీకే 5 మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, గ్రూప్ ఇంజనీర్ ఉపేందర్‌లు శాలువ కప్పి సత్కరించారు. వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఏజెంట్ ఆఫీస్ సిబ్బంది, పీవీకే 5 అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. విధినిర్వహణలో ఆయన ఎంతో అంకితభావంతో క్రమశిక్షణతో ఉండేవారని, పని విషయంలో ఎలాంటి రిమార్కులు లేకుండా మాకు అవసరమైన ఫైల్స్‌ను రెడీ చేసి అందించేవారని, పదవీ విరమణ పొందిన తర్వాత శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, శ్రీనివాస్, శ్రావణ, దుర్గాప్రసాద్, గోదావరి శ్రీనివాస్, అభిలాష్, ఆంతోటి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు తీరని అన్యాయం జరిగింది



కొత్తగూడెం అర్బన్, మే 31 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని ఏజెన్సీ ప్రాంత వెనుకబడ్డ ఎస్సీ కులాలకు రిజ్వేషన్లు అమలు చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. స్థానిక కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలు నాలుగు, 86 మండలాలు సుమారు పది లక్షల జనాభా కలిగిన వారి తరపున ప్రాతినిధ్యం వహించడానికి గ్రామ సచివాలయంలో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్య చెప్పుకునే అవకాశం లేకుండా రాజకీయ వివక్షత చూపడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను గిరిజనేతరులగా అభియోగం మోపి రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు గంతలో ఉన్న భూములను పల్లె ప్రకృతి, వైకుంఠ ధామాలు, ప్రభుత్వ భవనాల కోసం బలవంతంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గుంజుకున్నారన్నారు. ఈ సమావేశంలో గొల్లపల్లి దయానందరావు, ఎనగంటి కృపాకర్‌రావు, గిరీశం, కన్నం చంద్రయ్య, చలిగంటి కొమరయ్య, కొపటి నాగరాజు, కండే రాములు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం



కొత్తగూడెం, మే 31 - (ప్రభాతవార్త): సుదీర్ఘకాలం పంచాయతీరాజ్ విభాగంలో వివిధ క్యాడర్లలో ఉన్నత సేవలు అందించి 28 సంవత్సరాల సర్వీస్ పూరితత చేసుకొని సుజాతనగర్ ఎంపీడీవోగా పదవి విరమణ పొందిన తలుగు వెంకటలక్ష్మీని ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిలర్ వై.శ్రీకాంత్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెల్డి ప్రసాద్, అంబికాదేవి, ఉద్యోగులు సన్మానించారు.

## గుణదీప్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కొత్తగూడెం అర్బన్, మే 31 - ప్రభాతవార్త:** ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ ఘటనలో మృతి చెందిన గుణదీప్ (21) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. శుక్రవారం కూలీలైన్ బస్తీలోని గుణదీప్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చడం బాధకారమని అన్నారు. గుణదీప్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు.

## కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: తుమ్మల





**కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త:** జిల్లాలోని అశ్వారావుపేట మండలంలో ఉన్న అంకమ్మ చెరువు ఫ్లడ్ కెనాల్ పనులను త్వరితగిన పూర్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వనయవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, ఆర్థిక శాఖా మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కలను ఈ మేరకు కోరినట్లు ఒక ప్రకనటలో తెలిపారు. ఈ వానాకాలంలో సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు రైతుల భూములకు నీరు అందేలా చూడాలని కోరారు. అదే విధంగా చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో ఉన్న వెంగళరాయ ప్రాజెక్టుకు సంబంధించిన 2018లో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన కట్టను కూడా పునరుద్ధరించి నీరు వృదా కాకుండా చూడాలని కోరారు. రూ.33.55 కోట్లతో ప్రతిపాదించిన పనునరుద్ధరణ పనులను త్వరగా మంజూరు చేయాలని మంత్రులను కోరినట్లు మంత్రి తుమ్మల పీఏ మీడియాకు వెల్లడించారు.

## వినోభానగర్‌లో నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు



**జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త:** మండలంలోని వినోభానగర్ దళితవాడలో నీటి సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు వెంటనే స్పందించారు. బోరు, మోటారు పనిచేయకపోవడంతో నూతన మోటార్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. ఎంపీవో తులసీరాం పంచాయతీ కార్యదర్శి చరిత్‌రాజు, మిషన్ భగీరథ ఏఈ సురేష్ ఇంటింటికి తిరిగి నీటి సరఫరాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, డీఈ శివయ్య, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ




**జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకుతాగడం ఆరోగ్యానికి హానికరంఅంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్విని, హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమార్, సుభద్ర, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు



**చంద్రుగొండ, మే 31 - ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో శుక్రవారం కొత్తగూడెంకు చెందిన టాస్క్‌ఫోర్స్, మండల వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. విత్తనాల కంపెనీలు, మేలైన రకాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి వినయ్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో శ్రీదేవి నాయక్

**రుద్రంపూర్, మే 31 - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీదేవినాయక్ సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి తన సొంత ఖర్చులతో వీల్‌చైర్‌ను అందించి ధాతృత్వాన్ని చాటుకున్నారు. చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీకి చెందిన గట్టు బాబురావుకు పక్షపాతం రావడంతో నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. భార్య ఈశ్వరమ్మ అన్ని తానై ఎంతో కష్టపడి భర్త యోగక్షేమాలు చూసుకుంటోంది. కాంగ్రెస్ నాయకుడు జేమ్స్ సునీల్ ఆదేశానుసారం శ్రీదేవినాయక్ శుక్రవారం రాత్రి ఈ వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్



సునీల్, బైపల్లి శంకర్, బైపల్లి సూరి, పొట్టి శ్రీరాములు, ప్రేంకుమార్, కీర్తి కుమార్, నాగేష్, నందన్, కీర్తి రవీందర్‌లు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## జీఎం పర్సనల్‌కు పదవీ విరమణ సన్మానం



**రుద్రంపూర్, మే 31 - ప్రభాతవార్త:** పదవీ విరమణ పొందుతున్న జీఎం పర్సనల్ హనుమంతరావును ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీముడు, చిలక రాజయ్య, గోపి కుమార్, మోహన్‌రెడ్డి, నటరాజ్, రంగారావు, శేఖర్, లక్ష్మణరావు, మల్లారం కొమరయ్య, సత్యనారాయణ, సబీర్, తిరుపతి, ఆదామ్, చారి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**చంద్రుగొండ, మే 31 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చంద్రుగొండలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఆనుకొని ఊరచెరువు కట్టపై గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో శవంగా శుక్రవారం లభించాడు. వివరాలిలా ఉన్నాయి... బస్టాండ్ ప్రాంగణాన్ని ఆనుకొని చెరువుకట్టపై ఓ వ్యక్తి శవం ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అతడి జేబులో ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా చుంచుపల్లి మండలం గరిమెళ్లపాడుకు చెందిన కర్రి పాపారావు (56)గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



**చంద్రుగొండ, మే 31 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చంద్రుగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. పొగాకు వాడమని బంధువులు, స్నేహితులు, ఇతరులు పొగాకు వాడకుండా వారిని సైతం అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కనకం తనూజ, ప్రవీణ్, సిబ్బంది లక్ష్మీ, రమ్యశ్రీ, ఎండీ ఇమాం, పద్మ, శ్రీనివాస్, జ్యోతి, అక్కులయ్య పాల్గొన్నారు.



# ఏరువాకకు అంతా సిద్ధం!



## సాగర్ ఆయకట్టు రైతుల్లో సీతారామ ఆశలు

### లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదలకు సన్నాహాలు

### వారం రోజుల్లో తొలకరి పలకరింపు

### ఖాయమంటున్న నిపుణులు

### విత్తనాల కోసం ఆరాటపడుతున్న అన్నదాతలు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

**జూన్ మొదటి వారంలో తొలకరి పలకరించడం ఖాయమని వాతావరణ శాఖ చెబుతోంది. ఇప్పటికే రైతులు తమ పోలాలను దుక్కులు దున్ని చదును చేసి సిద్దంగా ఉంచారు. తొలకరి కురిస్తే చాలు విత్తనాల గంపతో ఏరువాక సాగేందుకు సిద్దంగా ఉన్నారు. గత సంవత్సరం సాగర్ ఆయకట్టు ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి నాట్లు పడలేదు, అక్కడక్కడ నాట్లు పడిన పంట ఎండిపోయింది. ఆగస్టు 15 నాటికి సీతారామ లింకు కెనాల్ వైరా రిజర్వాయర్‌లో కలిపి తీరుతామని మంత్రి తుమ్మల గట్టిగా చెబుతున్నారు. ఈ సారి కూడా జిల్లాలో రైతులు అత్యధికంగా పత్తి వేసేందుకే మొగ్గు చూపుతున్నారు. కాలంనెత్తి మీదకు రావడంతో రైతులు విత్తనాల కోసం పరుగులు తీస్తున్నారు.**

వచ్చే నెల మొదటి వారంలోనే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతుండడంతో రైతులు విత్తనాలు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు అన్ని చెస్తున్నారు. రుతుపవనాలు ఇప్పటికే కేరళను తాకగా మరో నాలుగు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తొలకరి కురవగానే ఉమ్మడి ఖమ్మంజిల్లా రైతులంతా పునాస పంటలైన పత్తి, పెసర, మినుము, మొక్కజొన్న, కంది, మిరప వంటి పంటలకు సంబంధించిన విత్తనాలు వేస్తారు. జూన్ చివరి వారంలో వరినార్లు పోస్తారు ఇప్పటికే రైతులు తమ పోలాలను దుక్కులు దున్ని శుభ్రం చేసి విత్తనాలు వేసేందుకు వీలుగా సిద్దంగా ఉంచారు. ఖమ్మం జిల్లాలో సుమారు 6.50లక్షల ఎకరాల్లో పంటలు రైతులు సాగు చేస్తున్నారు. దాదాపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కూడా ఇంచుమించు ఇదే స్థాయిలో భూములు సాగులో ఉన్నాయి. ప్రధాన పంటల్లో అత్యధిక విస్తీర్ణంలో పండించే పంటలు, మొదటి స్థానంలో వరి ఉండగా, రెండో స్థానంలో పత్తి పండిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన వ్యవసాయ ప్రణాళిక ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికి తెలిసిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాలో వరి అత్యధికంగా 2లక్షల 83వేల 943 ఎకరాల్లో పండించనున్నారు. కాగా పత్తి 1లక్షల 1834 ఎకరాల్లో వేసేందుకు రైతులు సిద్దమయ్యారు. ఇక మిరప పంటల 88వేల 906 ఎకరాల్లో వేయనున్నారు. అదే విధంగా మొక్కజొన్న 3374 ఎకరాల్లో పెసర 15వేల 357 ఎకరాల్లో, కంది 1వెయ్యి 5ఎకరాల్లో వేసేందుకు రైతులు సన్నాహాలు చేస్తున్నారు. ఇక మినుములు 430 ఎకరాల్లోనూ వేరుశనగ అత్యల్పంగా 270 ఎకరాల్లో వేసేందుకు రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**..... భద్రాద్రి జిల్లాలో......**

ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కూడా అత్యధికంగా పత్తి 2లక్షల 16వేల 625 ఎకరాల్లో రైతులు వేస్తున్నారు. ఖమ్మంజిల్లాలో వరి, పత్తి దాదాపు సమాన విస్తీర్ణంలో వేస్తుండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో మాత్రం వరి, పత్తి కంటే తక్కువ విస్తీర్ణంలో వేస్తున్నారు. వరి పంట1లక్ష65,854ఎకరాల్లో వేయనుండగా, మొక్కజొన్న 60వేల2ఎకరాల్లోనూ, మిరప 32వేల 168 ఎకరాల్లో వేస్తున్నారు. అదే విధంగా కంది 8348 ఎకరాల్లో, పెసర 288 ఎకరాల్లోనూ, మినుము 874 ఎకరాల్లో వేస్తుండగా, అత్యల్పంగా జొన్నపంట 45 ఎకరాల్లో రైతులు వేస్తున్నారు. ఇక వేరుశనగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2359 ఎకరాల్లో పండిస్తున్నారు. నువ్వులు 551 ఎకరాల్లో రైతులు వేస్తున్నారు.

**- సాగర్ ఆయకట్టు రైతుల్లో సీతారామ ఆశలు -**

గత సంవత్సరం గోదావరికి వరదలు వచ్చినప్పటికి కృష్ణానదిలో వరదలు రాలేదు. కృష్ణనది పరిధిలో ఉన్న శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండలేదు. ఫలితంగా సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు దాదాపు ఈడు లక్షల ఎకరాల్లో వరినాట్లు సరిగా పడలేదు. ఖమ్మంజిల్లా పరిధిలో సాగర్ ఆయకట్టు 1.32లక్షల ఎకరాల పరిధిలో వరిపంట పండలేదు. కాగా ఈ సంవత్సరం గోదావరి నుంచి వచ్చే సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా లింకు కెనాల్‌ను వైరా ప్రాజెక్టు వరకు తీసుకువచ్చి ప్రాజెక్టుల్లో కలపడం ద్వారా ఆ ప్రాజెక్టు పరధిలో 25వేల ఎకరాల ఆయకట్టుతో పాటు అదే లింక్ కెనాల్ ఏనుకూరు మేజర్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కడ నుండి దిగువన ఉన్న లంకాసాగర్‌తో సహా చెరువులు నింపుకొని సాగర్ ఆయకట్టు మొత్తం పంటకు నీరు అందించేందుకు ప్రభుత్వం పట్టుదలతో సన్నాహాలు చేస్తోంది. గోదావరి నీటితో ఖమ్మం జిల్లా పోలాలు పండించాలని ఖమ్మం జిల్లా ప్రజలు పాదాలు కడగడమే తన జీవిత ఆశయమని పదేపదే చెబుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ లింక్ కెనాల్‌ను ఆగస్టు 14నాటికి పూర్తి చేసి దానికి సంబంధించిన విషయాలను ఆగస్టు 15 ఉపన్యాసంలో చెబుతామని గంటపదంగా చెబుతున్నారు. అది జరిగితే సాగర్ ఎడుమ కాలువ పరిధిలోని ఖమ్మం జిల్లా ఆయకట్టు రైతులు తమ పోలాల్లో వరి నాట్లు గ్యారెంటీగా వేసుకోవచ్చు. ఆగస్టు మాసంలోనే వరినాట్లు వేసుకోవచ్చుని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద ఈ సంవత్సరం ఖరీప్ రైతులకి కలిసోస్తుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.



# రంగంలోకి దిగిన కలెక్టర్

### విత్తనాల ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటే

### రైతులకు జిల్లా కలెక్టర్ భరోసా

**ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:**

రైతులకు భరోసా కల్పించేందుకు జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగారు అన్ని బ్రాండ్లు ఒకటేనని ఒకే బ్రాండ్ కొనుగోలు చేయటం వల్ల వాతావరణం అనుకూలించక నష్టం జరిగే ప్రమాదం ఉందని, రెండు మూడు రకాల బాండ్లను రైతులు కొనుగోలు చేసి సాగు చేయాలని జిల్లా కలెక్టర్



వి.పి.గౌతమ్ రైతులకు సూచించారు. నకిలీ విత్తనాల బెడదను నివారించేందుకు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు చేసే మోసాలకు అరికట్టేందుకు నిబంధనలు పాటించని వారిపై జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా దుకాణాలను తనిఖీ చేసి హెచ్చరిక జారీ చేసి రైతులకు కొండంత భరోసాను కల్పించారు.

రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక బర్మా షెల్ రోడ్, గాంధీచౌక్‌లోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్, అమ్మడం రశీదులను పరిశీలించారు. స్టాక్ బోర్డ్‌లో నమోదులు ఖచ్చితంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్లు, క్యూఆర్‌కోడ్‌లు పరిశీలించారు. దుకాణాల లైసెన్సులు తనిఖీ చేసి స్టాకు అమ్మకం వివరాలు తనిఖీ చేశారు. ఏ పంట విత్తనాలు ఏ రకాలు రైతులు అడుగుతున్నారని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు వచ్చిన రైతులతో సంభాషించారు. పోయినసారి ఏ పంట వేశారు. ఈ సారి ఏ పంట వేస్తున్నది అడిగారు. అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటేనని ఒకటే బ్రాండ్ అందరూ కొని, ఆ బ్రాండ్ విత్తనం డిమాండ్ పెంచి నష్టపోవద్దని, ఏ బ్రాండ్ అయిన వాతావరణ పరిస్థితులు నిర్వహణపైనే దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాల విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులతో కలిపి టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

రైతులు, విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్ల చేయవద్దని, ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్ల చేసిన డీలర్ నుండి రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానాకాలం సీజన్‌కు గాను పత్తి పంట సాగయ్యే 2లక్షల ఎకరాలకు అవసరమైన 4లక్షల ప్యాకెట్లకు గాను జిల్లాలో ఇప్పటికే 4లక్షల 50వేల ప్యాకెట్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంకనూ లక్షకు పైగా ప్యాకెట్లు తెప్పించడానికి కార్యచరణ చేశామన్నారు. ఇప్పటి వరకు 45వేల ప్యాకెట్లు మాత్రమే అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. ఈ వానకాలంలో వ్యవసాయశాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగు, పిల్లిపెసర విత్తనాలను 60శాతం సబ్సిడిపై అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాకు 21వేల క్వింటాళ్ల పచ్చిరొట్టే విత్తనాల కేటాయింపుకు గాను 14వేల క్వింటాళ్ల జిల్లాకు చేరుకోగా, 11వేల క్వింటాళ్ల అమ్మకాలు జరిగినట్లు 3వేల క్వింటాళ్ల రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకనూ కావాల్సిన విత్తనాలు త్వరలో రానున్నట్లు ఆయన అన్నారు. విత్తనాల కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో అవసరానికి మించి విత్త నాలు అందుబాటులో ఉన్నాయని ప్రశాం తంగా రైతులు కొనుక్కోవచ్చని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సంద ర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీని వాసరావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు తదితరులు ఉన్నారు.

# అక్రమణలకు గురవుతున్న చెరువులు

### నిద్రావస్థలో అధికార యంత్రాంగం

### తామర చెరువు తవ్వకాల్లో జెసిబి స్వాధీనం

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**

ప్రభుత్వ బ్రాహ్మణులే కాకుండా చెరువు శిఖం భూములు సైతం ఆక్రమణ దారులకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది.

వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలభూములకు రోజు రోజుకు విపరీతమైన డిమాండ్ పెరగడంతో అక్రమణ దారుల కన్ను వీటిపై పడింది. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను అధికార యంత్రాంగం నివారించడంలో పూర్తిగా విఫలమవ్వడమే ఈ భూ కబ్జా దారులకు వరంలా కలిసి వచ్చింది. ఎకరం భూమి మార్కెట్ విలువ ప్రకారం రూ. 30 లక్షల నుండి రూ 40 లక్షల వరకు ఏరియాను బట్టి డిమాండ్ పెరుగుతుంది. సత్తుపల్లి మండలంలో భూ అక్రమణలు ఇష్టారాజ్యంగా కబ్జాలకు గురవడమే కాకుండా వ్యవసాయ భూములకు అనువుగా చెరువు శిఖాలను స్వాధీనం చేసుకొని

సాగు చేసుకుంటున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో రేజర్ల పెద్ద చెరువు, తుమ్మూరు చెరువు, కాకర్లపల్లిలో చెరువు, వెంగళరావు చెరువు, ఎర్ర చెరువు, సత్తుపల్లిల్లో వేశ్యకాంతల చెరువు, తామర చెరువులు, తదితర చెరువులను దర్జాగా భూ కబ్జా దారులు అక్రమించుకొని అనుభవిస్తున్నా ఈ ఆక్రమణలకు అడ్డుకోవాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ఆ శాఖల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఇలా ఇష్టానుశారం చెరువుశిఖాలను అక్రమించుకొని సాగు చేస్తుంటే చెరువు కింద ఆయకట్టు దారులు పంటల సాగుకు కావాల్సిన నీరు సకాలంలో అందక పంటలు పండక పొలాలు ఎండిపోయే పరిస్థితి ఉంటుందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తామర చెరువు తవ్వకాలు సకాలంలో నిలిపివేత :**

సత్తుపల్లి పట్టణంలోని తామర చెరువు సైతం ఆక్రమణకు గురైంది. ఈ చెరువు విస్తీర్ణం 80 ఎకరాలు ఉండాల్సింది చాలా వరకు అక్రమణకు గురైందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువు అలుగు ప్రాంతంలో దాదాపు రెండు ఎకరాలకుపైగా కబ్జా చేసి చెరువులో మట్టిని జేసీబి సహాయంతో తీసి కుప్పలు కుప్పలుగా వ్యవసాయానికి వీలుగా చేస్తున్న ప్రయత్నం విషయాన్ని అధికారులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం ఐబి డిఇ వెంకటేశ్వర్లు కబ్జా చేసిన ప్రదేశం వద్దకు వచ్చి మట్టి తీస్తున్న జేసీబిని స్వాధీనం చేసుకొని కబ్జాదారునిపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఐబి డీఈ వెంకటేశ్వర్లు ప్రభాత వార్తకు చెప్పారు. ఈమట్టి తీయడానికి అనుమతి లేదని, చెరువు శిఖం భూమి 2 ఎకరాలు అక్రమణకు గురైందని, అక్రమణ దారుడికి పట్టా లేదని, ఇట్టి విషయాలను పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. పై చెరువులు అక్రమణకు గురవుతున్నాయని ఆయకట్టు రైతులు గగ్గోలు పెడుతున్నా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏ చెరువులైతే కబ్జాకు గురవుతున్నాయో వర్షాకాలం రాకముందే ఆ చెరువులకు చూట్టు ట్రెంచ్ కొడితే ఆక్రమణలు నివారించవచ్చని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



# ఎలక్షన్ కౌంట్‌డౌన్ స్టార్ట్

- -ఎన్నికల ఫలితాలకు మరో నాలుగు రోజులే
- -జూన్ 4న ఎంపీ, ఏపీ అసెంబ్లీ ఫలితాలు
- -రిజల్ట్స్‌పై సర్వత్రా ఉత్కంఠ
- -పందాల జోరుతో పాలిటిక్స్ హోరు
- -ఫలితాలపై తెలుగు ప్రజలు గంపెడు ఆశలు
- -పార్టీలపై ఫలితాల ఎఫెక్ట్
- -పలువురు కీలక నేతలు జంపింగ్ ?




**భద్రాచలం, ప్రభాతవార్త :**

దేశమంతా ఆతృతగా ఎదురుచూస్తున్న పార్లమెంట్, ఏపీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ఎన్నికల ఫలితాలకు మరో 4 రోజులే గడువు మిగిలింది. జూన్ 4న ఎంపీ, ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలపై ఉభయ ఖమ్మం జిల్లాలో సైతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరో వైపు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు అమాంతం హీటెక్కాయి. పందాల జోరు కొనసాగుతోంది. ఈ ఫలితాలపై పలు పార్టీల, నేతల భవిష్యత్తు ఆధారపడింది. జిల్లాలో పలువురు కీలక నేతలు ఈ ఫలితాల అనంతరం పార్టీల జంపింగ్‌లకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు వినికిడి.

**-ఎన్నికల ఫలితాలకు మరో 4 రోజులే**

దేశవ్యాప్త సాధారణ ఎన్నికలు, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరిగిన విషయం విధితమే. ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4న రానున్నాయి. జూన్ 1తో దాదాపు దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు ముగియనున్నాయి. ఎన్నికల ఫలితాలకు మరో 4 రోజులు మాత్రమే గడువు ఉండడంతో దేశవ్యాప్తంగా రాజకీయం వేడెక్కగా తెలుగు రాష్ట్రాల్లో కాక రేపుతోంది. ఇక ఉభయ ఖమ్మం జిల్లాలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఫలితాలపై జోరు పందాలు కాస్తున్నారు. తమ తమ పార్టీల గెలుపును కోరుతూ ఎవరికి వారే గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం పలు పార్టీల రాజకీయ భవితవ్యం కూడా మారనుందన్న ప్రచారం ఊపందుకుంది. పలువురు కీలక నేతలు సైతం జంపింగ్‌లకు సిద్ధమవుతున్నట్లు వినికిడి. ఏదైనా ఈ ఎన్నికల ఫలితాలు పెద్ద దుమారాన్నే రేపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

**-రిజల్ట్స్ పై సర్వత్రా ఉత్కంఠ**

ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ ఉంది. జూన్ 4న దాదాపు 10 గంటలలోగానే ఈ ఎన్నికల ఫలితాలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను మరో వైపు ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్ల ప్రక్రియ జరుగుతోంది. ఈవీఎంలను సురక్షితంగా ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఖమ్మం కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌లు ఎన్నికల కౌంటింగ్‌లపై ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. దేశవ్యాప్త రాజకీయాలు ఇప్పటికే వేడెక్కగా ఉభయ ఖమ్మం జిల్లా రాజకీయాలు సైతం కాక రేపుతున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ నుంచి బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్‌లు ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తమకు లభించిన ఓట్లపై ఆయా రాజకీయ పార్టీలు పోస్టుమార్టం నిర్వహించాయి.

కాగా ఖమ్మం పార్లమెంట్ సీట్‌పై కూడా ప్రధాన పార్టీలు కన్నేయడంతో ఇక్కడ ఎన్నికలు అత్యంత హోరీహోరీగా సాగాయి. కాంగ్రెస్ నుంచి రామసహాయం రఘురాంరెడ్డి, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీజేపీ నుంచి వినోద్‌రావు తదితరులు ప్రధాన పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ ఏర్పడింది. ఎవరు గెలుస్తారన్నది అంచనా వేయలేని పరిస్థితి దాపురించింది. సానుకూల వాతావరణం కాంగ్రెస్‌కే ఉన్నప్పటికి ఎన్నికల ఫలితాల వరకు చెప్పలేమని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

**-పార్టీలపై ఫలితాల ఎఫెక్ట్**

ఎంపీ, ఏపీ ఎన్నికల ఫలితాలు పలు ప్రధాన పార్టీల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయన్న ప్రచారం హోరెత్తుతోంది. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరకాటంలో పడడం ఖాయమన్న ప్రచారం విరివిగా సాగుతోంది. అదే జరిగితే పలు పార్టీల పరిస్థితి తారుమారు అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక వేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే బీజేపీకి సంకుఠిత పరిస్థితి లేకపోలేదని పలువురు భావిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున బీజేపీలోకి వలసలు వెళ్ళే పరిస్థితి ఉందని జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఇదే జరిగితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గడ్డు పరిస్థితులు ఏర్పడుతాయని పలువురు కాంగ్రెస్ పెద్ద తలకాయలు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారన్న ప్రచారం సర్వత్రా హోరెత్తుతుంది.

ఇదిలా ఉండగా ఏపీలో ఎన్నికల ఫలితాలపై తెలంగాణ వ్యాప్తంగా ప్రధానంగా ఉభయ ఖమ్మం జిల్లాలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి అవుతారా ..? లేదా కూటమి గెలుపు సాధిస్తుందా అన్నది పలువురు నోట నిత్యం వినిపిస్తున్న మాట. తమ తమ పార్టీల గెలుపులను ఆకాంక్షిస్తూ ఉభయ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జోరుగా పందాలు సాగుతున్నాయి.




# తెలంగాణ సాధనలో సీపీఐ పాత్ర కీలకం

- ప్రజా శ్రేయస్సే కమ్యూనిస్టుల లక్ష్యం
- ప్రజల అభిప్రాయం మేరకే ప్రభుత్వ పాలన జరగాలి
- స్వార్ధ ప్రయోజనాలకోసం పనిచేస్తే నిలదీస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి




మణుగూరు, ప్రభాతవార్త, మే 31: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ పాత్ర కీలకమని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఈ ప్రాంతం నుంచి 500 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించడం జరిగిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను అందరం గుర్తుచేసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే కమ్యూనిస్టుల లక్ష్యమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీమున్నాం అంటూ ముందుడి పనిచేశామని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనలో అంతా దోపిడి జరిగిందన్నారు. అందినకాడికి వందల వేల ఎకరాల భూమి దోచుకున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు కేసీఆర్ పదేళ్ల పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని, ఆరాచకాలు, దోపిడిలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. ప్రజలకు మంచి జరగాలనేదే కమ్యూనిస్టుల ఆకాంక్ష అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే రాష్ట్రప్రభుత్వం పాలన చేయాలని, అప్పుడే సీపీఐ మద్దతు ఉంటుందన్నారు. స్వార్ధ ప్రయోజనాల కోసం పనిచేస్తే నిలదీస్తామన్నారు. ఈ ప్రాంతంలో ట్రైబ్స్, నాన్‌ట్రైబ్స్ అన్నదమ్ముల్లా ఉంటారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాజా, మాజీ ఎమ్మెల్యేలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ పినపాక నియోజకవర్గ కన్వీనర్ సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ, మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, యదారి రమేష్, సొంది కుటుంబరావు, సర్పర్, భీక్షం, జీవీ, లక్ష్మయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సీతారాములు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణపొందిన ఆరుగురు భారజల ఉద్యోగులు

అశ్వాపురం,మే31,ప్రభాతవార్త.




భారజల కర్మాగారంలో 30యేండ్లకు పైబడి వివిధ రంగాలలో సేవలందించిన ఆరుగులు ఉద్యోగులు శుక్రవారం ఉద్యోగవిరమణ పొందారు. ఉత్పత్తి రంగంలో టి వెంకటేశ్వర్లు, ఎం పెద్దిరాజు, ఫైర్ సర్వీస్‌లో ఎస్ బృహస్పతి, మెషీనరీ ప్రాసెస్‌లో కె రత్నకుమార్,ఇన్‌స్టాలేషన్ ప్రాసెస్‌లో టి కొండలరావు, సిపిపి(0)లో కెవి వల్లభరావు సుదీర్ఘ సేవలందించారు.వారి ఉద్యోగ విరమణపట్ల ఉద్యోగసంఘాల నాయకులు స్నేహితులు అభినందనలు తెలిపారు.

## పదవీ విరమణ సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 31:



మణుగూరు పీహెచ్‌సీ నందు సీహెచ్‌వోగా పనిచేసిన బొమ్మగాని వెంకటేశ్వరరావు శుక్రవారం పదవీవిరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో వెంకటేశ్వరరావు శేషజీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిషాంత్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, డాక్టర్ సుభాష్, ఆప్తాలమిక్ ఆఫీసర్ జి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు బియ్యం పాలు పండ్లు పంపిణీ

అశ్వాపురం,మే31,ప్రభాతవార్త.



మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్ కుమారుడు టాటాలాల్ జన్మదిన వేడుకలను శుక్రవారం మంచికంటినగర్‌లోని ఆరీఫా అండ్ రోష్నీ వృద్దాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్దుల సమక్షంలో కేక్ కట్‌చేసి వారికి బియ్యం పాలు పండ్లు అందజేశారు.అనంతరం మంగీలాల్ మాట్లాడుతూ జీవిత చరమాంకంలో వున్న వృద్దులను ఆదుకోవాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై వుండగా,దురదృష్టవశాత్తు కుటుంబసభ్యుల మధ్య అన్యోన్యత లోపించడంతో వృద్దులు అనాధశ్రమాల పాలవుతున్నారని ఆవేదన చెందారు.మానవ సంబంధాల విలువలను తెలిపేందుకే తన కుమారుడి పుట్టినరోజు వేడుకలను వృద్దాశ్రమంలో నిర్వహించినట్లు తెలిపారు. మంగీలాల్ సతీమణి అనసూయ కుమారుడు టాటాలాల్ ఆశ్రమ నిర్వహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్ వృద్దులు పాల్గొన్నారు.

## కొండాపురం గనిలో క్యాంటీన్ సేవలు అందించాలి

- మణుగూరు ఏరియా జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మే 31:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని నందు సెకండ్‌షిఫ్ట్ సమయంలో కార్మికవర్గానికి క్యాంటీన్ సేవలు అందించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెళ్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ఎర్రవు వినయ్‌కుమార్, దాసుమల్ల ప్రవీణ్‌కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా ప్రసాద్‌కు లయన్స్‌క్లబ్ అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, మే 31:

మణుగూరు లయన్స్‌క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్‌గా, సెక్రెటరీగా పనిచేసిన లయన్ భూక్యా ప్రసాద్‌కు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతిష్టాత్మక కీమెంబర్‌షిప్ పిన్ అండ్ అవార్డు లభించింది. ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు లభించినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భూక్యా ప్రసాద్‌ను అభినందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచంద ర్‌రావు, చార్టెడ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు

మణుగూరు, ప్రభాతవార్త, మే 31:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తూ పనిలో ఎంతో నిబద్దత, నైపుణ్యత చూపుతూ అంకితభావంతో పనిచేస్తున్న ఇద్దరిని ఉత్తమ, అత్యుత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ శుక్రవారం తెలిపారు. పీకేఓసీలో పనిచేస్తున్న డీవైఎస్ఈ(ఈఅండ్ఎం) అమర్లపూడి రామదాసును అత్యుత్తమ ఉద్యోగిగా, మణుగూరు ఓసీలో హెడ్ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మానాది కృష్ణను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో వీరిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఉద్యోగిగా ఎంపికైన అమర్లపూడి రామదాసును కొత్తగూడెం కార్పోరేట్ సెంట్రల్ ఫంక్షన్‌లో సన్మానించడం జరుగుతుందని, ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మనాది కృష్ణను మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం వేడుకలలో సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## భారజల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరపాటికి మాతృవియోగం

అశ్వాపురం,మే31,ప్రభాతవార్త.



భారజల కర్మాగార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు కూరపాటి శ్రీనివాసరావు మాతృమూర్తి సావిత్రమ్మ(87)శుక్రవారం ఉదయం పరమ పదించారు.ఆమె మరణవార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు,ఐటీసీ పిఎస్‌పిడి టీఎన్‌టీయూసీ నాయకులు కనకమేడల హరిప్రసాద్ మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ ప్రజా సంఘాల నాయకులు భారజల ఉద్యోగసంఘాల నాయకులు ఉద్యోగులు పురప్రముఖులు స్థానికులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## గుట్కా పాన్ మసాలాల నిషేధం పట్ల హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా పాన్ మసాలాల విక్రయాలపై నిషేధం విధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తపరిచారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో గుట్కాలు, పాన్‌మసాలాలు తయారీ, నిల్వ పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషనర్ డా.దాసరి హరిచందన ఉత్తర్వులు విడుదల చేయడం సంతోషమని, ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ పార్టీకు ఉన్న శ్రద్ధ అర్ధం అవుతుందని, ప్రజలు గ్రహించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజారోగ్యం కోసమే పనిచేస్తుందని ఈ ఉత్తర్వులతో అర్ధం అవుతుందని ఆయన తెలిపారు.

# హోటల్స్ యజమానులకు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు

కార్పొరేషన్, మే 31, (ప్రభాతవార్త): నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హోటల్స్ నుంచి వ్యర్థాలు వల్ల కాలువలు పూడుకుపోవటం వల్ల అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ అధికారులతో కలిసి రెండు హోటల్స్‌కి కింగ్స్‌దర్బార్, రెస్ట్ ఇన్ హోటల్స్‌కి శుక్రవారం జరిమానా విధించడం జరిగింది. హోటల్స్ రెస్టారెంట్ యజమానులు ఎవరైనా కాలువలో ఫుడ్ వేస్ట్ వేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఏ హోటల్స్‌లో గాని రెస్టారెంట్స్‌లో గాని ఆహారం మిగిలితే అది మున్సిపల్ సిబ్బంది స్వీకరించడానికి వచ్చినప్పుడు వాళ్లకి ఇవ్వాలి



తప్ప కాలువల్లో వేసి కాలువలు పూడుకుపోయేలా చేయొద్దని అలా చేయటం వల్ల కాలువలు పూడుకుపోయి అందులో నీరు ఆగి ఆ నీటి వల్ల వివిధ రకాలైన జబ్బులు వచ్చే ఆస్కారం ఉన్నందున ఎవరు అలా చేయొద్దని మున్సిపల్ కమీషనర్ చెప్పటం జరిగింది. ఇక నుంచి ప్రతి



రెస్టారెంట్ ప్రతి హోటల్స్‌ని ఫుడ్ వేస్ట్ ఎక్కడ ఇస్తున్నారు అనేది శానిటరీ ఇన్స్పెక్టర్ పరిశీలిస్తూ ఎవరైనా కాలువల్లో వేస్తే వారిపై జరిమానా విధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్స్‌ని ఆదేశించడం జరిగింది.

# పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు



## పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు సిగరెట్ బొమ్మ దగ్ధం

కార్పొరేషన్, మే 31, (ప్రభాతవార్త): పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దంటు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు శుక్రవారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వల్ల దీనికి పొగాకు అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరేట్లు, చుట్టలు తయారు చేస్తారని దీన్ని కొన్ని తరాలు తాంబులాల్లో కూడా ఉపయోగిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని గ్రహించలేదని ఇప్పుడు ఆ పొగాకు ప్రాణాంతకంగా తయారైందని పౌర సమాజం పొగాకును వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 8 అడుగుల బాహుబలి సిగరేట్‌ను తయారుచేసి పొగాకు ద్వారా ఉత్పత్త్యే పదార్థాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు, యూత్ కలిసి సిగరేట్ బొమ్మపై సంతకాలు చేసి పొగాకును వ్యతిరేకిస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పొగాకు వల్ల సుమారు 10లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రభుత్వాలు వెంటనే ఉత్పత్తులు నిషేధించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన రాకం శ్యామ్‌బాబు, సెక్రటరీ కొండమీది వెంకట్, సభ్యులు శొంఠి వెంకట్, కార్మిక నేత మందా వెంకటేశ్వర్లు, తాళ్లూరి వేణు, వెంకట్ బాబు, విజయకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, లక్ష్మణరావు, మల్లిఖార్జున్, అమీర్ అలీలు పాల్గొన్నారు.

# నేటి నుండి వాతావరణ హైఅలర్ట్

*న- ఉదయం 10గంటల నుండి 3గంటల వరకు న-జూన్ 4వతేది వరకు అప్రమత్తం*

*న-సూర్యకాంతికి గురికాకుండా జాగ్రత్తలున-ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు*

రఘునాథపాలెం, మే 31, (ప్రభాతవార్త): రోహిణి కార్తెలో రోళ్ళ పగులుతాయంటారు. పూర్వీకుల కాలం నుంచి మన తాత ముత్తాతలు పెద్దలు రోహిణి కార్తె వచ్చిందంటే ప్రాణాలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదిసేవారు. ప్రతిఏటా ఆనవాయితిగా మే చివరివారంలో రోహిణికార్తె జ్వరబడుతుంది. ఈ రోహిణి కార్తె వారం రోజుల పాటు మండుటెండలను తలపిస్తూ కనీసం ఇంట్లో నుంచి బయట కాలుమోపే పరిస్థితిని లేకుండా అతలాకుతలం చేస్తుంది. చిన్న పెద్దా తేడా లేకుండా వృద్ధులు సైతం ఇండ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. రోహిణి జ్వరబడి 4వరోజు కావస్తున్నా మరో నాలుగు రోజుల పాటు ఈ మండుటెండల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 45 నుండి 50డిగ్రీల సెల్సియస్ మధ్య పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధ్యాయనం చేసింది. ఈ మేరకు నేటి నుండి జూన్ 4వరకు హై అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు ఇండ్ల నుంచి ఎవరు బయటకు వెళ్లకూడదు. దీనికి కారణం పెరుగుతున్న ఎండల వల్ల ఆకస్మాత్తుగా ఆస్వస్థతకు గురైనా ఊపిరి ఆడకపోయినా





సమీపంలోని వైద్యుని సంప్రదించాల్సి ఉంటుంది. పలు సందర్భాల్లో ఇండ్లలో నివసించే ప్రజలు వెలుతురు లేకుండా మొబైల్ వాడకాన్ని సైతం తగ్గించకపోతే ఎండ వేడిమికి అట్టి మొబైల్ పేలిపోయే అవకాశం ఉంది. ఉపశమనం పొందడానికి పెరుగు, పాల విరుగుడు, చెక్క యాపిల్, జ్యూస్, శీతలపానియాలను అధిక మోతాదులో తీసుకున్న యెడల ఎండ వేడిమి నుండి కొంత మెరుగు పడుతుంది. మేఘాలు కారణంగా చాలా ప్రాంతాల్లో ఉక్కిరి బిక్కిరి చేసే వాతావరణం ఉన్నప్పటికి ప్రతి ఒక్కరు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఉదాహరణకు గ్రామాల్లో ఆరుబయట నిద్రించే ప్రజలు తేళ్లు పాముల నుండి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల చల్లని ప్రదేశాలను వెతుక్కుంటూ పార్కులు ఇండ్లలోకి ప్రవేశించి ప్రమాదబారిన పడవచ్చు. నీరు ద్రవాలు పుష్కలంగా తాగిన యెడల ఎండ నుండి కాపాడుకోవడానికి సులభతరం అవుతుంది. ఇండ్లలో గ్యాస్ సిలిండర్లు సూర్యరశ్మి గురికాకుండా విద్యుత్ మీటర్ల మీద అధిక లోడు పడకుండా రద్దీగా ఉండే ప్రదేశాల్లో వేడి సమయాల్లో ఎయిర్ కండీషన్లు ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వాహనదారులు గ్యాస్ కంటెంట్ లైటర్లు కార్బొనేటేడ్ పానియాలు సాధారణ పర్‌ఫ్యూమ్ ఉపకరణ బ్యాటరీలు, వాహనాల కిటికీలకు కొద్దిగా తెరిచి ఉంచిన యెడల వెంటిలేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. నాలుగు చక్ర వాహనాలను వాహనాల ట్యాంకుల్లో ఇందనాన్ని పూర్తిగా నింపవద్దని ఉదయం కారులో ప్రయాణించడం మానుకోవడంతో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో వెళ్లినప్పుడు ప్రయాణ సందర్భాల్లో కార్లు టైర్లను సైతం ఓవర్‌ఫిల్ చేయవద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. రాబోయే నాలుగు రోజుల్లో క్రమక్రమంగా ఉష్ణోగ్రత వాతావరణ శాఖ ప్రకటించిన ప్రభుత్వ నిబంధనల కన్నా అధికంగా ఉండే అవకాశం ఉంది. సహజంగా ఉష్ణోగ్రతలు పెరిగిన సందర్భాల్లో వాతావరణ పరిశోధన శాఖ ఆదేశాల ప్రకారం రోడ్ల మీద ట్యాంకర్లతో నీళ్ల చల్లి ఎండ వేడిమి నుంచి కాపాడాల్సి ఉంది.

## నేడు హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ

అశ్వారావుపేట రూరల్, మే 31 (ప్రభాతవార్త): హనుమత్ జయంతి పురస్కరించుకొని నేడు మండల కేంద్రం అశ్వారావుపేటలో హనుమాన సేన అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇందుకు గాను స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందని కావున హిందు బంధువులు, యువతీ యువకులు, హనుమాన్ భక్తులు పాల్గొని హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకంపై వివక్షత చూపిస్తుంది



ఇల్లందు, అర్బన్, మే, (ప్రభాతవార్త31: కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం పేదల కోసం తీసుకోని వచ్చిన ఉపాధిహామీ పథకం పై వివక్షత చూపిస్తు ఈ పథకానికి అవసరమైన నిధులనుకేటాయించకుండ ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని సీపీఎం అనుబంధ వ్యవసాయా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆలేటి కిరణ్ ఆరోపించారు. శుక్రవారంఉపాధిహామీ పనులు జరిగే ప్రాంతాన్ని సందర్శించిన ఆయన ఉపాధి కూలీలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని, పనిప్రాంతంలో కూలీకు సౌకర్యలు కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాందాస్, శ్రీదేవి, కుమారి, చిన్న, నిరోషా, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పరిశీలిన



ఇల్లందు, అర్బన్, మే, (ప్రభాతవార్త31: ఇల్లందు సింగరేణి ఏరియా పరిధిలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక ఏర్పాట్లను జీఎం ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగావేడుకల ప్రాంతంలో ఏర్పాటు చేసే స్టాల్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ సంస్థల, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే స్టేజ్ తదితర వివరాలనునిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. వీక్షకులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయన వెంట అధికారులు మోహన్‌రావు, రవి, సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు

## కోడలిపై అత్త ఫిర్యాదు

ఇల్లందు, అర్బన్, మే, (ప్రభాతవార్త31: కోడలు తనను చిత్రహింసలకు గురిచేస్తు ఇంట్లో ఉన్న విలువైన



వస్తు సామాగ్రిని ధ్వంసం చేసిందని అత్త ఈసం భద్రమ్మ తన పెద్ద కోడలు ఈసం స్వరూపపై శుక్రవారం ఫిర్యాదు చేసింది. తన పెద్ద కొడకు ఈసం వెంకటేశ్వర్లు మృతి చెందిన తరువాత ఇంట్లో నుంచి వెళ్ళిపోయి మరొకరిని వివాహంచేసుకుందన్నారు. అప్పడు ఇంట్లో నుంచి వెళ్ళిపోయి ఏడు సంవత్సరాల తరువాత తిరిగి వచ్చి ఇప్పుడు తనను తీవ్ర పదజాలంతో దూషిస్తు తనపైదాడికి యత్నించిందన్నారు. విషయమై తనకు రక్షణ కలిపించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం కృషి

**-భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్**

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలలో చీకటిని పారదోలి వెలుగులు ప్రసాదించడానికి విద్యుత్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ పేర్కొన్నారు. మండలంలోని వాగొడ్డుగూడెం, నారాయణపురం గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతో శుక్రవారం ఐటిడిఎ కార్యాలయంలో పిఓను కలిసి కృతజ్ఞతలు



తెలిపారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక గిరిజన రైతులు, కుటుంబాలు అవస్థలు పడుతుండేవారని ఆ సమస్య నా దృష్టికి రాగానే ఫారెస్టు వారితో మాట్లాడి ఇబ్బందులు లేకుండా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అనుమతులు తీసుకొని రూ.11లక్షల వ్యయంతో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. వాగొడ్డుగూడెంలో 50 ఆదివాసి కుటుంబాలు, నారాయణపురం గ్రామంలో 25 ఆదివాసి కుటుంబాలు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారని వారి గ్రామాలకు కరెంట్ పోల్, ప్రతీ ఇంటికి కరెంట్ మీటర్‌తో సహా వారికి నయాపైసా ఖర్చు లేకుండా ప్రతీ కుటుంబానికి విద్యుత్ సౌకర్యం కల్పించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మునీర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# రంగనాధాశ్రమంలో వారంతపు అన్నదానం

## ద్విచక్ర వాహనాలపై ప్రతి ఇంటికి సరఫరా

దమ్మపేట రూరల్ ,మే 31 ప్రభాతవార్త మండల పరిదిలోని ముష్టిబండ,వడ్లగూడెం రహదారి మధ్యలో వేంచేసి యున్న స్వయంభూ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ సమీపంలో, ప్రక్కనే ఉన్న శ్రీ రంగనాధాశ్రమంలో ప్రతి గురువారం వృద్దులకు, అనాధలకు అన్నసంతర్పణ గావిస్తున్నారు భక్తులు. ప్రి వారం వివిద గ్రామాలనుండి భక్తులు, సేవకులు ఆశ్రమానికి చేరుకొని అక్కడే భక్తి శ్రద్దలతో స్వయంగా వంటలు చేసి వాటిని పాకింగ్ పద్దతిలో అనాధలకు, వృద్దులకు ద్విచక్రవాహనాలపై కొన్ని గ్రామాలకు వెళ్ళి వృద్దులకు నేరుగా చేరవేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమం ప్రారంభ దశలో షుమారుగా 25 నుండి 40 పార్శిల్స్‌తో ఉండేది. నేడు ప్రతి





గురువారం ఈ అన్నప్రసాద ప్యాకింగ్‌లు ఆదాపుగా 150 నుండి 200వరకు చేరుకున్నాయి. ఈ ఆశ్రమంలో ఏ దాతలు సహకరిస్తున్నారో, లేక ఎవరైనా స్వతహాగా అన్న ప్రసాదం అందిస్తున్నారో పూర్తిగా తెలియదు కానీ ప్రతి వారం రెండు రకాల కూరలు, పెరుగు, పప్పులతో అనాధలకు ఇంటింటికి తిరిగి వెళ్ళి అన్న సంతర్పణ చేస్తున్నారంటే వాస్తవంగా చాలా గర్వించదగిన విషయంగా కొందరు భక్తులు చర్చించుకుంటున్నారు. మల్కారం, వడ్లగూడెం, మొద్దులగూడెం, ముష్టిబండ, మందలపల్లి, దమ్మపేట,గణేష్‌పాడు, నాచారం, తదితర ప్రాంతాలకు కొందరు భక్తులు, సేవకులు తమ ద్విచక్రవాహనాల ద్వారా కొరియర్ బాయ్ వలే పాకింగ్‌లు తీసుకొని వృద్దులకు, అనాధలకు అందిస్తూ పలువురి ఆకలి మంటలు తీరుస్తున్నారు. ఈ విషయం వారం వారం పలువురిని ఆలోచింపజేస్తుంది.

# వైభవంగా నేడు హనుమాన్ జయంతి

దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త : స్థానిక పట్టణ కేంద్రంలోని జిసిసి ఆవరణలో వేంచేసి యున్న శ్రీ మట్టి భక్తాంజనేయ స్వామివారి ఆలయంలో నేడు హనుమాన్ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాలను చేస్తున్నట్లు ఆలయ మందిరాల స్థానాధిపతి చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి తెలిపారు. జిసిసి మేనేజర్ సుగ్గల నర్సింహారావు, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బోగిం సత్యం, వర్తకసంఘం సభ్యులు మాడా లక్ష్మీనారాయణ,హరికృష్ణ, యార్లగడ్డ పోలారావుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా శనివారం ఉదయం 8.30 నుండి 11.30 వరకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 5వేల నాగవల్లీ దళ





పత్రాలతో విశేష అర్చనలు,సహస్ర కుముద పుష్పాలతో పరాశర సంహిత విధానంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రతువుల్లో పాల్గొను భక్తులు ఎటువంటి రుసుములు లేకుండా ఉచితంగా పాల్గొనవచ్చును. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటలనుండి హనుమాన్ శోభాయాత్ర పట్టణంలో ఉంటుందన్నారు. భక్తులు వేలాదిగా పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించగలరు. అదే విధంగా పట్వారిగూడెం సమీపంలో ఉన్న సుధాపల్లి గ్రామంలో కూడా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం సమయంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు మల్లెంపల్లి కృష్ణారావు, కోటగిరి రామకృష్ణ, యుగంధర్, కూరం కమలార్జునరావు, మొగిలి కృష్ణ, స్థానిక ఆదివాసీ యువకులు తెలిపారు.

# రణదీప్ హత్యకేసులో నిందితుడు అరెస్టు

## - వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, మే 31 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వన్‌టౌన్ పరిదిలో గురువారం జరిగిన గుణదీప్ హత్య కేసులో నింధితుడు తమ్మిశెట్టి కోటేశ్వరరావును వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందు సంబంధించిన వివరాలను డీఎస్పీ రెహమాన్ మీడియాకు వివరించారు. 25 రోజుల క్రితం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెరుకురసం బండివద్ద మోహన్‌కు, కోటేశ్వరరావుకు మధ్య గొడవ జరిగింది. రాజీ పడి ఎనిమిది వేలు నింధితుడు కోటేశ్వరరావు తీసుకున్నాడు. గురువారం మద్యాహనం నషా బార్‌లో గంగాధర్, మృతుడు ఎల్లబోయిన గుణదీప్ మద్యం సేవిస్తుంటారు. నింధజతుడు కోటేశ్వరరావు, నాని ఇద్దరు అదే బార్‌లో మద్యం సేవించారు. నిషాబార్‌లో ఉన్న గుణదీప్‌ను మోహన్ తీసుకొని, ఆ రోజు చెరుకురసం బండివద్ద జరిగిన గొడవను దృష్టిలో ఉంచుకొని గుణదీప్‌ను మరో చోట మద్యం తాగుదామని నమ్మించి తన స్కూటీపై కోటేశ్వరరావు పోస్టాఫీస్



సెంటర్‌కు చంపేందుకు తెచ్చాడు. అకనకడ చేతులతో కొట్టి చంపాడు. మృతుని పెదనాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా నిషా బార్‌లో మదనయం తాగుతూనే మళ్లీ కోటేశ్వరరావు ఆట నమ్మి ఇద్దరి మధ్య స్నేహం లేకపోయినా పోస్టాఫీస్ సెంటర్‌కు మదనయంతాగేందుకు గుణదీప్ ఎందుకు వచ్చాడో అంతుబట్టడం లేదు. నింధితుడు చుంచుపల్లి మండల పరిధిలోని గాంధీకాలనీకి చెందిన వాడు. ఏసీ మెకానిక్‌గా జీవనం




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గుమ్మడవల్లిలో గంగానమ్మ గుడి వార్షికోత్సవం

## రూ.5,50,116ల నగదుతో అలంకరణ



అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలోని గంగానమ్మ గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవ వేడుకలను పురష్కరించుకొని శుక్రవారం అమ్మవారిని ధనలక్ష్మి అవతారంలో అలంకరించారు. దాదాపు రూ. 5, 50, 116ల నగదులో అమ్మవారిని అలంకరించారు. ధనలక్ష్మి అవతారంలో ఉన్న అమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. అదే విధంగా విశేష పూజలు, కుంకుమ పూజలు, సహస్రనామార్చనలు జరిపారు. ఈకార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వ్యవసాయ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పదవీ విరమణ



అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త: స్థానిక వ్యవసాయ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్ఎ రహమాన్ పదవీ విరమణ వేడుక శుక్రవారం జరిగింది. ఈ పదవీ విరమణ వేడుకలో కళాశాల అసోసియేట్ డీన్ డక్టార్ జె హేమంత్ కుమార్ మాట్లాడుతూ అంతకరణతో కార్యాచరణ చేస్తే కళాశాల అభివృద్ధి ఎంతో సులభం అంటూ రహమాన్ తన 27 ఏళ్ళ వ్యవధిలో చూపించారన్నారు. కళాశాలలో క్రీడా వివిధ రకాల ఆటల పోటీలకు కావల్సిన సదుపాయాలను కల్పించడంలో ముఖ్యంగా క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ గ్రౌండ్, వాలీబాల్, షటిల్, టిటి ఇలా అన్ని క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులకు వెసులుబాటు కల్పించి ప్రతీ రోజు వారికిక్రీడలు నేర్పించి జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ఎన్నో బహుమతులు సాధించి కళాశాల ఖ్యాతి పెంచారని కొనియాడారు. అనంతరం ఆయను కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఐవి శ్రీనివాసరెడ్డి, కె గోపాల కృష్ణమూర్తి, మధుసూధన్‌రెడ్డి, నాగాంజలి, శిరీష, కోటేశ్వర్, రాంప్రసాద్, నీలిమ, కృష్ణతేజ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ జయంతి వేడుకలను భక్తులు విజయవంతం చేయాలి

దమ్మపేట, మే 31 ప్రభాతవార్త నేడు అనగా శనివారం దమ్మపేట మండలంలో జరుగు హనుమత్ జయంతి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమాన్ భక్తకమిటి కోరింది. దమ్మపేట జిసిసి ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ విజయగణపతి మర్రి భక్తాంజనేయ స్వామి వార్ల దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సాయంత్రం 4గంటలకు హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# షిరిడి సాయి మందిర ప్రాంగణంలో చండీహోమం

**వైరా, మే31,ప్రభాతవార్త:**

వైరా షిరిడి సాయి మందిర ప్రాంగణంలో రుద్ర సహిత శండి పూర్వక పంచాయతన యాగ 2వ రోజు చండీయాగం మహా నారాయణ మంత్ర హోమం రుద్ర హోమం శ్రీచండీ మూల మంత్ర జపం కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేక పూజలు, గోమాతకు పూజలు, మహాలింగార్చన నిర్వహించారు. దంపతి పూజ సుహాసిని పూజలు నిర్వహించారు. యాగశాలలో



హోమం పూజల శాస్త్రస్త్రంగా బ్రాహ్మణోత్తములచే నిర్వహించారు. యాగ పూజలు హోమాలు, యాగాలు చేయడం వలన భక్తులు మంచి శుభ పరిణామాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. భక్తులు యాగ పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. చండీయాగ హోమ కార్యక్రమంలో మాదినేని సునీతప్రసాద్ దంపతులు రంగా వాసవి, సత్యనారాయణ దంపతులు నూకల అన్నపూర్ణ ప్రసాద్ దంపతులు చింతోజు సీత నాగేశ్వరరావు దంపతులు హోమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగశాలను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## ఘనంగా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు

**వైరా, మే31,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ ఎంజెఎఫ్ డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న అంకం శ్రీకాంత్, లక్కిరెడ్డి అనేషలకు రాయితీతో కూడిన లాప్టాప్‌లను అందజేశారు. లయన్ కంటి హాస్పిటల్ నందు ఆపరేష్ చేయించుకున్న 25 మంది పేషెంట్స్‌కి పండ్లు, బ్రెడ్లు అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టరన కాపా



మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం లాప్టాప్‌లు గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా వైరా లయన్స్‌క్లబ్ నుండి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, గ్రేట్ విజన్ క్లబ్



అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి, రీజియన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్‌రావు, జయంతి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, మరికంటి రాంగోపాల్, చెరుకూరి శ్రీనివాసరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, మహాలక్ష్మి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు రావు కాంపౌండ్ వాల్ లేదు

## సీతారాంపురం పల్లె దవాఖాన దుస్థితి - మౌలిక వసతుల కోసం నిరీక్షణ

**కారేపలి, మే 31, ప్రభాతవార్త :**

ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దవాఖానాగా మారాలి. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల సేవలు రోగులకు అందుబాటులో ఉండాలనేది సర్కారు సంకల్పం, ప్రభుత్వం లక్ష్యం గొప్పదే కానీ, అమలులో లక్ష్యం నీరుగారి పోతోంది. తొలివిడతలో ఎంపిక చేసిన వల్లె దవాఖానాల్లో ఇప్పటికీ ఎంబీబీఎస్ వైద్యుల నియామకాలు పూర్తి కాలేదు. ఉన్న వాటిలో సరైన వసతుల్లేక సిబ్బంది ఇబ్బంది సడుతున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి





సింగరేణి మండలం సీతారాంపురం గ్రామంలో ఏర్పటుచేసిన పల్లె దవాఖాన ఆయుష్మాన్ మందిరం మౌలిక వసతులు లేక స్థానిక ప్రరజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ దవాఖాన పరిధిలో 304 కుటుంబాలకు పైగా ఉన్నారు ప్రతిరోజు 50 మందికి పైగా ఔట్ పేషంట్లు వస్తూ ఉంటారు ఆస్పత్రికి ప్రధానంగా కాంపౌండ్ వాల్ లేకపోవడం ఇబ్బందికరంగా మారింది ఇకపోతే వాటర్ పైపు పగిలిపోవడంతో నీటి సరఫరా కాక సిబ్బంది అనేక అగచాట్లు పడుతున్నారు. ట్యాంక్ రిపేరుతో పాటు మోటర్ పనిచేయటం లేదు దీంతో నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు ఉన్న వాటిలోనూ అరకొర సౌకర్యాలతో వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కనీసం మంచినీళ్లు, కరెంటు సౌకర్యం అందుబాటులో లేదని చెబుతుననఆనరు. ఓ వైద్యాధికారి, ఇద్దరు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నిత్యం 20 నుంచి 50 మంది వరకు వచ్చే రోగులకు సేవలందిచాల్సిన పల్లె దవాఖానాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది. రోగులకు పరీక్షలు, రోగనిర్ధరణ, గర్భిణీలకు యోగా వంటివి చేయించేందుకు కనీసం 2 నుంచి 4 గదులైనా అవసరమని సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మౌలిక వస్తువుల



ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యేలా

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్

**కారేపల్లి, మే 31, ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ రైతుబంధు మండల కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. కారేపల్లి మండలం చిమ్మా తండాలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయినా కొన్ని నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో, ఎమెమల్సీ ఉప ఎన్నికల్లో మండల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లు వేశారని తెలిపారు. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురా



రెడ్డి గెలిస్తే, పార్లమెంట్లో తన వాణి వినిపించి, ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చే స్తా ర న్నా రం. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిస్తే నిరుద్యోగుల కష్టాలు తీర్చుతాడని తెలిపారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

### పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి



**కారేపల్లి, మే 31,, ప్రభాతవార్త :**

మండలం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు ఎంఎల్ఏ ను శుక్రవరాం కొత్తగూడెం లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆర్ ఎంపీ డాక్లర్ చెవుల చందు ఎంఎల్ ఏ కు శాలవా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి, మండలం లో కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను నాయక్, ఎండీ యాకూబ్, తొగర శ్రీను హేమ్లా నాయక్, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

### బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, మే 31,, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం సింగరేణి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ ఆవరణలో ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ ఆధ్వర్యంలో తాతా మధు పుట్టినరోజు సందర్భంగా కేక్ ని కట్ చేసి ఒకరినోకరు తీపించుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ తో జతకట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహానేత తాత మధుసూదన్ రావు అని అన్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టిన నాటినుండి నేటి వరకు మొక్కవోని దీక్షతో బీఆర్ఎస్ పార్టీకి శక్తి వంచన లేకుండా పనిచేశారని అన్నారు. నాయకులను కార్యకర్తలను సంఘటితం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, అంశం ఏదైనా అనర్గళంగా మాట్లాడగలిగే సత్తా ఉన్న నాయకుడు మన తాత మధుసూదన్ రావు అని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ మంగీలాల్, మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, బానోత్ కుమార్, రాందాస్, ఉద్యమకారుడు జూపల్లి రాము, లివింగ్ స్టన్, సురేందర్, పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న "మిషన్ భగీరథ నీరు"

## పైపులు లీకై నీటిలో "గుడిసె వాసులు"

సత్తుపల్లి, మే31, (ప్రభాతవార్త):





ప్రతి ఇంటికి త్రాగడానికి నీటి సౌకర్యం పేరుతో మిషన్ భగీరథ పథకాన్ని గత ప్రభుత్వం ఆర్భాటంగా గ్రామాల్లో ప్రవేశ పెట్టింది. ఆనాడు ఈ పథకం ఈ లక్ష్యం కోసమైతే ప్రవేశపెట్టిందో ఆ లక్ష్యం నెరవేరక నేడు నీరు గారుతుందని ఈ పథకం తీరును బట్టి తెలుస్తుంది. ఎక్కడ చూసినా ఏ గ్రామంలో చూసినా మిషన్ భగీరథ పైప్‌లు లీక్‌లవడం, తద్వారా బురద నీరుతో త్రాగడం తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు రోడ్డులో నిర్మించిన రెండు మంచినీటి ట్యాంక్‌లకు అమర్చిన మిషన్ భగీరథ పైప్‌లు గత కొన్ని రోజుల నుండి లీకులవడంతో ఈ ప్రాంతంలో నివశిస్తున్న గుడిసె వాసులు ఈ నీటి వల్ల గుడిసెలు మునిగి పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పైప్‌ల ద్వారా వచ్చే నీరు చెరువులను తలపించే విధంగా కనిపిస్తున్నాయని, ఈ నీటి మడుగుల్లో చిన్న పిల్లలు పడే ప్రమాదం ఉందని, గుడిసె వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లు లీకులవడం మూలంగా కొన్ని కొన్ని సమయాల్లో బురద నీరు తాగడం వల్ల గుడిసెలో నివశిస్తున్న వారు జ్వరాల భారిన పడి నానా అవస్థలు పడుతున్నారని గుడిసె వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో ఈ మిషన్ భగీరథ పైప్‌లు తక్కువ లోతులో అమర్చడం



వల్ల కూడా పైప్‌లు దెబ్బతిని లీకులవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ మిషన్ భగీరథ పథకం బోగస్ అని, కమిషన్‌ల పథకం అని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఇటీవల రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించడం గమనార్హం.

# ముగిసిన కరాటే శిక్షణ తరగతులు

## కరాటే మాస్టర్ పిచ్చయ్యను సత్కరించిన కమాండెంట్

సత్తుపల్లి, మే 31, (ప్రభాతవార్త):

సత్తుపల్లి లయన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు జరిగిన ఉచిత కరాటే శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి వెంకట రాములు హాజరై వేసవికాలంలో సైతం విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడుతూ కరాటే మాస్టర్ పిచ్చయ్యను శాలువాతో ఘనంగా



సత్కరించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించడం అభినందనీయమని అన్నారు. అలాగే విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ వసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కరాటే మాస్టర్ పిచ్చయ్య వద్ద శిక్షణ తీసుకున్నవారికి శారీరక, మానసిక, ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం,, నైతిక మానవీయ విలువలు కూడా మెరుగుపడతాయని కొనియాడారు. కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఈ ప్రాంత విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తద్వారా వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో బహుమతులు సాధించడం జరిగిందన్నారు. వేసవి సెలవుల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేయడం జరిగింది. కరాటే మాస్టర్ పిచ్చయ్యను సన్మానించిన వారిలో బార్ అసోసియేషన్ నిర్వాహకులు వెంకట్రావు, విశ్రాంత ఉపాధ్యాయులు సలీం, నవ చైతన్య స్వచ్ఛంధ సంస్థ ఫైన్ ఆర్ట్స్ అకాడమి, సృజన, లైవ్ సంస్థల నిర్వాహకులున్నారు.

# జిల్లాలో విత్తనాల కొరత లేదు

- ఆధీకృత డీలర్ల వద్దే కొనుగోలు చేయండి
- తల్లాడలో జీలుగుల విత్తనాల పంపిణీలో తమ శాఖ తప్పేమిలేదు
- జిల్లా వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల

తల్లాడ, మే 31, (ప్రభాతవార్త

జిల్లాలో విత్తనాల కొరత లేదని తల్లాడలో జీలుగుల విత్తనాల పంపిణీలో వ్యవసాయ శాఖ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని, జిల్లా వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల వెల్లడించారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో, సోషల్ మీడియాల్లో తల్లాడ సొసైటి ఆధ్వర్యంలో పంపిణీ చేసిన జీలుగుల విత్తనాల్లో అక్రమాలు జరిగాయనే కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాను ఏడిఏ, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు సొసైటీ కార్యాలయానికి వచ్చి రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. హమాలీలు సొసైటి సిబ్బంది మధ్య ఏర్పడిన అగాదం వల్లే పరిస్థితి వచ్చిందని సీఈఓ విషయం తెలుసుకుని హమాలీల నుంచి



విత్తనాలు స్వాధీనం చేసుకుని రైతులకు అందజేశారని, నివేదిక ఇచ్చారని తెలిపారు. ఇప్పటి వరకు తల్లాడ మండలానికి వెయ్యి క్వింటాళ్ళ జీలుగులు, 84 క్వింటాళ్ల పిల్లి పెసరలు మంజూరయ్యాయని, వారం రోజుల్లో ఇంకా రావాల్సి ఉందని, ఎక్కడా విత్తనాల కొరత లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల రెండు ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తుండగా తాము 5.60 వేల సంచులు కావాలని కమీషనరేట్‌కు ప్రతిపాదనలు పంపగా ఇప్పటి వరకు నాలుగు



లక్షల ఇరవై వేల సంచులు వచ్చాయని, రైతులు విత్తనాలను అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి, రశీదు పొందడంతో పాటు సంచిని పంట పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఈఓ కె. నాగబాబు నుండి అసిస్టెంట్ రిజిస్ట్రార్ నివేదిక అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నరసింహారావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పాషా, ఏఓ తాజుద్దీన్, పలువురు ఏఈఓలు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ



తల్లాడ, మే 31, (ప్రభాతవార్త

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా ర్యాలి నిర్వహించి, వైద్య సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పొగాకు వాడటం వలన కలిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఆశాలు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కుట్టు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అధికారి



కల్లూరు, మే 31, (ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కల్లూరు ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని, స్త్రీ శక్తి కుట్టు భవన్ నందు మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా అధికారి సీఎంఓ రాజశేఖర్ శనివారం సందర్శించి, యూనిఫామ్ స్టిచ్చింగ్‌ను పరిశీలించారు. ఉషోదయ మండల మహిళా సమాఖ్య నందు మొత్తం నాలుగు మహిళా శక్తి కుట్టు కేంద్రాలు చెన్నూర్, కల్లూరు, నారాయణపురం, పాయ్‌పూర్‌లలో మొత్తం విద్యార్థులు 2817 మంది ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులు ఈ కేంద్రాలలో దుస్తులు తయారు చేయటం జరుగుతుంది. ఇప్పటి వరకు 2160 మందికి కేంద్రాల ద్వారా యూనిఫామ్ తయారు జరిగింది. సీఎంఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 5వ తేదీ వరకు పూర్తి స్థాయిలో ఆయా పాఠశాలలకు యూనిఫామ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అప్పగించాలని సీఎంఓ తెలిపారు. అదే విధంగా గ్రామ సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని బడిబాట కార్యక్రమంలో స్కూల్‌కు వెళ్ళని బాలురు, బాలికలు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట రామారావు, సీసీలు రాధా రుక్మిణి, వెంకటేశ్వర్లు, సిహెచ్. శ్యామలాదేవి, ఎస్.కె. ఫాతిమా, వెంకట్రావమ్మ, ఎస్తేరు ఆనందకుమారి, రాజ్యలక్ష్మి, విద్యాశాఖ కీర్తి , టైలర్లు చిన్నప్ప, బాలాజీ, కళ్యాణి, మండల సమాఖ్య అకౌంటెంట్ అపర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలకు కార్యాలయాలు సిద్ధం

కల్లూరు, మే 31, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. జెండా ఆవిష్కరణలు కార్యాలయాలు, విద్యుద్దీపాలతో అలంకరణ లాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో డివిజన్‌లో చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు అందరు తహశీల్దార్లకు, అధికారులకు ఆదేశాలు అందించినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, మే 31 (ప్రభాతవార్త):**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డేకేక్‌ను స్థానిక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదనపు ప్రవీణ్, పగిడిమర్రి అజయ్, కనకప్రసాదు, మాదాసు ఆదాం, పగిడికత్తుల రాంబాబు, కాటూరి ప్రసాదు, గోపాలకృష్ణ, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## కామేపల్లి శివకృష్ణ కి డాక్టరేట్

### జంతు శాస్త్ర విభాగంలో పురస్కారం



**కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త):**
అంగవైకల్యం చదువుకు లక్ష్యసాధనకు అడ్డు కాదని నిరూపించాడు.కాకతీయ విశ్వవిద్యాలయంలో జంతు శాస్త్ర విభాగనికి చెందిన పూజల శివకృష్ణ కు డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు.కామేపల్లి గ్రామానికి చెందిన పూజల శివకృష్ణ పుట్టుకతోనే అంగవైకల్యం కలిగి ఉన్నాడు.అయినప్పటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో కష్టపడి చదువుతూ అంగవైకల్యాన్ని జయించి డాక్టర్ పట్టా సాధించాడు.ఆచారున్యలు డాక్టర్ ఇస్తారి మామిడాల పర్యవేక్షణలో ఇన్ విట్రో అండ్ ఇన్ సిలికో హైపోగ్లిసెమిక్ ఎఫెక్ట్ ఆఫ్ ఫైటో కెమికల్స్ ఇసోలాటెడ్ ఫ్రామ్ ది లీవ్స్ ఆఫ్ కాస్సూస్ ఇగ్నేయస్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయిలో పబ్లికేషన్స్ చేశారు. శివకృష్ణ ప్రాథమిక స్థాయి నుండి కామేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి ఉత్తీర్ణత సాధించాడు.అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి చదివారు. .పేదరికంలోనూ వైకల్యాన్ని జయిస్తూ డాక్టరేట్ సాధించడం పట్ల పలువురాచార్యులు తోటి పరిశోధకులు స్నేహితులు గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ ప్రోత్సహించిన తల్లి ,సోదరుడు సతీష్ కుమార్ కు తనకు సహాయ సహకారాలు అందించిన ఆచార్యులు మామిడాల కు,పరిశోధకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొగాకు వద్దు....ఆరోగ్యమే ముద్దు...




**కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త):**
పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు అని డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష అన్నారు.కామేపల్లిలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు.పొగాకు ప్రాణాంతకంగా తయారైందని పౌరసమాజం పొగాకును వ్యతిరేకిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఇక నుండి మేము మా కుటుంబా సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎవరేమికానీ పొగాకు పదార్థాలకు దూరంగా ఉంటామని గ్రామస్తులు ప్రమాణం చేశారు.పర్యావరణ రక్షణకు సహకరిస్తామని అన్నారు.ముందు నువ్వు కాలిస్తే తర్వాత నీ జీవితాన్నే కాల్చేస్తుంది పొగాకు అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బి.దూప్ సింగ్, హెల్త్ సూపర్వైజర్లు రమణ, నరేందర్‌నాయక్,శ్రీనివాస్, ఎల్ టి కే.ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు తులసి, ప్రమీలరాణి ,ఉష, ముంతాజ్, అరుణ, సక్కుబాయి, ఎస్.రమాదేవి, మండల పరిషత్ కు చెందిన ఉద్యోగులు మైలవరపు సాంబశివరావు, ఐల వెంకట సత్యనారాయణ చారి, రాజు, సి ఓ లు శిలపాక వీరభద్రం, నీరుడు నరేష్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, యువజనులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

**కారేపల్లి, మే 31, (ప్రభాతవార్త ):**



కారేపల్లి మండలంలో ఎవరైనా పొగాకు ఉత్పత్తులు అమ్మితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డి హెచ్చరించారు. సిఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మే 24 నుండి ఒక సంవత్సరం పాటు పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించిందని తెలిపారు. మండలంలో ఎవరైనా పొగాకు ఉత్పత్తులను అక్రమంగా రవాణా చేసినా, దుకాణాలలో విక్రయించినా, వాటిని నిలువ చేసినా అలాంటి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ పేర్కొన్నారు.

## మోటార్ సైకిల్ ఫల్టీ : ఒకరికి తీవ్ర గాయాలు



**కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం గోవిందాల గ్రామానికి చెందిన మూడు దేవ్ సింగ్ నీళ్లు తీసుకురావడానికి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ఆవును ఢీ కొట్టి క్రింద పడటం వల్ల గాయాలయ్యాయి.దీంతో స్థానికులు సమాచారం అందించడంతో కామేపల్లి 108 వాహనంలో ఈఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ పోతనబోయిన సుధాకర్ రావు అతనికి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

## రెవెన్యూ అధికారులు ఉద్యోగులు, వృత్తికే వన్నె తేవాలి

**కామేపల్లి, మే 31 (ప్రభాతవార్త):**



బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే ప్రతి ఉద్యోగి ప్రజల మన్ననలను పొందుతారని ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.కామేపల్లి తాహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్‌గా ఏడు నెలల పాటు పనిచేసిన నరుగుల బలరాం శంకర్ పదవీ విరమణ సన్మానోత్సవకార్యక్రమంను తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన స్థానిక రైతువేదికలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ బలరాం శంకర్ 38 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో చిత్తశుద్ధితో పనిచేసి తగిన గుర్తింపు పొందారని అన్నారు.బలరాం శంకర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి రెవిన్యూ ఉద్యోగి విధులు నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన బలరాం శంకర్ కు శాలువ కప్పి పూలమాలతో సత్కరించి ఆయన సేవలను తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి.ప్రవీణ్ కుమార్, ఆర్ఐ బి.సక్రు నాయక్, సీనియర్ అసిస్టెంట్ గుర్రం జ్యోతి, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా నాయకులు పుల్లయ్య, సర్వేర్ ఎండి బాసుమియా, ఎమ్‌పిఓ బొంగాని సైదులు, జూనియర్ అసిస్టెంట్లు ఆనంద్ మోహన్ చక్రవర్తి, మోసం రవి, జె.బావ్ సింగ్, జె.మదన్ లాల్, రికార్డ్ అసిస్టెంట్లు కన్నమాల శ్రీనివాస్, ఎం.రమేష్, రేషన్ డీలర్లు నాగ ప్రసాద్, అజ్మీర మంగీలాల్, అజ్మీర రవీందర్, టైపిస్టు సారయ్య, ధరణి ఆపరేటర్ డి.రాజు సత్కరించారు.

## కేవిఎల్ వర్ధంతి సభను జయప్రదం చేయండి




**నేలకొండపల్లి, మే 31 (ప్రభాతవార్త):**
జూన్ 4వ తేదిన నేలకొండపల్లి నందు జరుగనున్న అమరవీరుడు కేవిఎల్ 40వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిర్రా బిక్షం మాట్లాడుతూ సమసమాజం కోసం విద్యార్థి దశ నుంచే కేవిఎల్ విప్లవ సిద్ధాంతాలకు ఆకర్షితుడై పోరాటాలు జరిపి అమరుడైనాడని ఆయన చెప్పారు. కేవిఎల్ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, మాస్‌లైన్ సీనియర్ నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలు

### రెండు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రత నమోదు

**కారేపల్లి, మే 31, (ప్రభాతవార్త ):**



సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలపైన నమోదు కావటంతో



కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి... ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం అధిక కావటంతో అనేక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారులు పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడినవృద్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు.

# కస్తాల వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి

**-విరమణ ఉద్యోగానికే .. వ్యక్తికి కావు ..**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ.వేణుగోపాల్**





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

కస్తాల వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని, విరమణ అనేది ఉద్యోగానికే కానీ, వ్యక్తికి కాదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ డీ.వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం నయాబ్ తహసిల్దార్ (సీ.ఎస్)గా విధులు నిర్వహిస్తున్న కస్తాల వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా పట్టణంలోని చర్ల రోడ్డులో గల కే.కే.ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సంగం వెంకటపుల్లయ్య, కార్యదర్శి డా.పీ.విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ .. నాలుగు దశాబ్దాలుగా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలలో వివిధ హోదాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించి, జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అనేక పురస్కారాలు పొంది ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగులందరితో ఆత్మీయంగా కలిసి ఉండే కస్తాల వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమని, ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరికి శాశ్వతం కాదని తప్పనిసరిగా రిటైర్మెంట్ తప్పదని అన్నారు. తన శేష జీవితాన్ని తన కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని అభిలాషించారు. అలాగే తాను చేసిన కార్యాలయాలలో సిబ్బందికి వారి విధుల పట్ల ఏమైనా సమస్యలు వస్తే తన సహాయ సహాకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా కస్తాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. 4 దశాబ్దాలుగా నాకు సహకరించిన అధికారులు, తోటి సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నా తోటి సిబ్బందికి ఏమైనా ఉద్యోగ పరంగా సమస్యలు ఉంటే తప్పకుండా నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం హాజరైన అతిధులు జిల్లా పౌరసరఫరాల అధికారి టీ.రుక్మిణి దేవి, భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కే.దామోదర్‌రావు, టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీ.భగవాన్‌రెడ్డి, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావులు పూల బొకెలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్,

డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్, రెవెన్యూ యూనియన్ నాయకులు విజయ్‌కుమార్, రామారావు, రెవెన్యూ ఉద్యోగులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యులు,చౌక దుకాణ డీలర్ల సంఘం, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మే 31 – ప్రభాతవార్త:

పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై రామకృష్ణ, ఏఎస్సై సదయ్య, హెడ్ కానిస్టేబుల్ రామన్నలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్‌లో ఎసైనసగా విధులు నిర్వహిస్తున్న రామకష్ణ, డీసీఆర్‌బీలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సద్దయ్య, కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయంలో రైటర్‌గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్నలు తమ సర్వీస్‌ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారికి ప్రభుత్వంనుంచి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అన్నారు. భవిష్యత్తులో ఏవిధమైనా సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు శ్రీనివాసరావు, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో మహిళా కానిస్టేబుల్‌కు బంగారు పతకాలు

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం క్రైం, మే 31 – ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన వంద మీటర్లు, 400 మీటర్లు,చ హార్డిల్స్ జంప్ విభాగాల్లో జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో కొత్తగూడెం త్రీ టౌన్‌లో మహిళా కానిస్టేబుల్ రత్నకుమారి బంగారు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో జరిగిన పాన్ ఇండియా ఓపెన్ మీట్‌లో ఆమె పాల్గొని పతకాలు సాధించడం పోలీస్‌శాఖకు గర్వకారణంగా ఉందని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య విద్యా సంచాలకులు డా.ఎన్.వాణితో కలిసి ప్రభుత్వ వైద్యకళాశాల భవన నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాలకు ఖమ్మం అర్బన్ మండలం, బల్లేపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 43 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. భవిష్యత్ తరాలకు అనుగుణంగా ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్‌లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ నిర్మాణం, హైవేకు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి విజుబుల్‌గా ఉండేట్లు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. స్థలం సమస్యలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు వైద్య విద్య సంచాలకులు డా.విమల థామస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎల్.కిరణ్‌కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.బి.కిరణ్‌కుమార్, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్.స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

కొత్తగూడెం కలెక్టరేట్, మే31 – ప్రభాతవార్త:

బడి వయస్సు పిల్లలంతా పాఠశాలలో ఉండేలా బడిబాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత సదుపాయాలను వివరించి విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ బడుల్లో చేరేలా అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలన్నారు. బడిని మధ్యలోనే మానేసిన పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులతో మాట్లాడి తిరిగి పాఠశాలల్లో చేర్చాలన్నారు. బడిబాట కార్యక్రమంలో విద్యా శాఖ ఉద్యోగులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడి ఉపాధ్యా యులు, ఆశా కార్యకర్తలు, స్థానికులు భాగస్వా య్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎం.వెంకటేశ్వరాచారి, అదనపు డీఆర్డీ వో రవి, ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, వ్యవ సా య శాఖాధికారి బాబురావు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్లు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

**క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్**



ఖమ్మం ప్రభాతవార్త:

లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తుకూ చేపట్టాల్సిన చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఏజెంట్లు ప్రవేశ మార్గంపై సూచనలు చేశారు. కేంద్రం ఆవరణలో కేంద్రం లోపల చేపట్టాల్సిన బ్యారికెటింగ్‌పై అధికారులకు నిర్దేశం చేశారు. పార్కింగ్ క్లోక్ రూమ్ ఏర్పాటు గురించి పరిశీలించారు. మెడికల్ శిభిరం, మీడియా పాయింట్ గురించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు ఫలితాల ప్రకటనకు చర్యల గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కౌంటింగ్ కేంద్రంలోకి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్ల ప్రవేశం, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్‌కి, కౌంటింగ్ పూర్తయిన పిదప ఈవిఎంలను జిల్లా స్ట్రాంగ్‌రూంకు చేరవేతపై అధికారులకు సూచనలు చేశారు. ఆసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏఆర్ఎస్సైను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్

క్రైం ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:



ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ఎస్సై యండీ. గౌస్ పాషాను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖ పరంగా మీకు రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు, పోలీస్ ఆసోసియేషన్ వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, పంతులు, ఏఆర్ఎస్ఐ సంగయ్య పాల్గొన్నారు.